తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
బుధవారం
03 జూన్ 2026
పేజీలు : 8
Follow :



## పవన్ కళ్యాణ్ తెలంగాణపై విషం కక్కుతున్నారు

○తెలంగాణ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తే సహించేది లేదు :ఎమ్మెల్యే ఆగ్రహం

○పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై మండిపడ్డ : ఎమ్మెల్యే మందుల సామేలు

**తుంగతుర్తి జూన్ 2 (జనంసాక్షి)** ఎందరో అమరవీరుల త్యాగ ఫలితంగా ఏర్పడిన తెలంగాణ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తే సహించేది లేదని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు, మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం కోసం 14 సంవత్సరాలు కొట్లాడి ఎంతోమంది అమరవీరుల త్యాగ ఫలితంగా సోనియా గాంధీ కృషి ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకున్నామన్నారు. తెలంగాణ అంటేనే ఆత్మ గౌరవం కోసం కూడుకున్న వ్యవస్థ అని, తెలంగాణ అనేది ప్రపంచవ్యాప్తి చెందిన పదం అన్నారు. కొట్లాడి, పోరాడి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ ఆంధ్ర పెత్తందారుల పెత్తనం ఏంటని విమర్శించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 11 రోజులు తాను పస్తులు ఉన్నానని పవన్ కళ్యాణ్ అనడం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజానీకంపై విషం కక్కినట్లు కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ రావడం ఇష్టం లేకనే పవన్ కళ్యాణ్ ఇలా మాట్లాడుతున్నారన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడితే ఖబర్దార్ పవన్ కళ్యాణ్ అని హెచ్చరించారు. తెలంగాణలో ఎవరైనా బ్రతకొచ్చు కానీ తెలంగాణ వ్యవస్థ పైన, ఆత్మగౌరవంపైన దెబ్బతిస్తే కోరుకునేది లేదన్నారు. 2009లో తెలంగాణ ఏర్పడితే వచ్చిన తెలంగాణను ఆంధ్ర పెత్తందారులు వెనక్కి తీసుకునేలా ప్రయత్నాలు చేశారన్నారు. పవన్ కళ్యాణ్ నీ సినిమా చూసేవాళ్ళు ఉంటారు అభిమానులు ఉంటారు కానీ తెలంగాణ ఆత్మగౌరవం మీద దెబ్బతీస్తే ఊరుకునేది లేదన్నారు. 60ఏళ్లుగా ఆంధ్ర వలస పాలకుల చేతిలో మేము గోసపడ్డాం మళ్లీ మీ పెత్తనం మిగతా 2లో

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**యాదాద్రి, కరస్పాండెంట్ జూన్ 2 (జనంసాక్షి)** కలెక్టరేట్ ఆవరణలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్మన్ శ్రీ వాణి సంబధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ అనేక త్యాగాలు, పోరాటాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేడు దేశంలోనే అభివృద్ధి, సంక్షేమం, సుస్థిర ప్రగతికి ప్రతీకగా నిలిచిందని తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను ఈ సందర్భంగా స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పిస్తున్నామన్నారు. ధర్మారెడ్డి కాలువ నిర్మాణము పూర్తి చేయుటకు 84 కోట్ల రూపాయలతో ఒప్పందం జరిగిందని. ఈ కాలువల యొక్క పనులు పురోగతిలో ఉన్నవి ఈ కాలువ ద్వారా 12 వేల 661 ఎకరాల నూతన ఆయకట్టు అభివృద్ధి లోకి వస్తుంది మరియు 5 వేల 126 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు. జిల్లాలో ఫ్రెండ్లీ పోలీసు విధానాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తూ మన రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తున్నారు. నేరాల నియంత్రణకై జిల్లాలో అన్ని గ్రామాలలో, పట్టాణాలలో ముఖ్యమైన కూడళ్ళలో 20 వేల 406 సి.సి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.





## సీనియర్ జర్నలిస్టు

## కూరాకుల గోపి గుండెపోటుతో మృతి

○మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిగ్బ్రాంతి

○తండ్రి నడిచిన బాటలోనే చివరిశ్వాస వరకు..

○మృతదేహంపై సీపీఐ ఎర్రజెండా కప్పి ఘన నివాళి

○భౌతికకాయానికి నివాళులర్పించిన టీడబ్ల్యూజేఫ్ నేతలు 3లో

ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు..

## సమగ్ర అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం : పాయం



**మణుగూరు జూన్ 02 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించు కొని మణుగూరు మండలం ప్రజా భవన్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ కోసం అమరవీరులైన వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..స్వరాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమర వీరులందరికీ ఘనంగా నివాళులు అర్పిస్తున్నాను. ఎందరెందరో అమర వీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఈ రోజు అన్ని రంగాల్లో దశదిశలా వెలుగులు విరజిమ్ముతుంది. దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోందని చెప్పుకునేందుకు గర్వ పడుతున్నాను. ఈ సందర్భంగా అమరుల కుటుంబాలకు, ఉద్యమ కారులకు, స్వరాష్ట్ర సాధన పోరాటంలో పాలుపంచుకున్న చిన్నా పెద్దలందరికీ... పేరు పేరునా ప్రణామాలు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ' ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' పేరిట మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తోంది. గ్రామ, వార్డు స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి వేగవంతంగా పరిష్కరించడం, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. మణుగూరు కోర్టు ఆవరణలో మండల తహసిల్దార్ క డిఎస్పి మున్సిపల్, మండల పరిషత్,వ్యవసాయ శాఖ,ఇరిగేషన్,ఆర్ డబ్యు ఎస్, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అటవీశాఖ కార్యాలయాల్లో సంబధిత అధికారులు జెండా ఆవిష్కరించారు..ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా తెలంగాణ అవతరణ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ వేల్పుల రజిత శ్రీరాములు



**మోటకొండూరు, జూన్ 02 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మండల పరిధిలోని పెద్దబావి (చకంపల్లి) గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వేల్పుల రజిత శ్రీరాములు ముఖ్య అతిథిగా హాజరై, మువ్వెన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అక్కడ చేరిన ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, చిన్నపిల్లలు అందరూ కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వేల్పుల రజిత శ్రీరాములు మాట్లాడుతూ.. అమరవీరుల బలిదానాలు, తెలంగాణ ఉద్యమకారుల సుదీర్ఘ పోరాటాల ఫలితంగానే నేడు మన ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో పెద్దబావి (చకంపల్లి) గ్రామాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపి, ఆదర్శవంతమైన ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి నిరుపేదకూ అందేలా నిరంతరం శ్రమిస్తామని తెలిపారు. ఈ వేడుకల సందర్భంగా గ్రామ ప్రజలకు, పెద్దలకు ఆమె తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకల్లో గ్రామ వార్డు సభ్యులు, విఓఏ , గ్రామ పంచాయతీ సిబ్బంది, కాంగ్రెస్ శ్రేణులు, గ్రామ పెద్దలు మరియు మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చండూరు, జూన్ 2 (జనంసాక్షి)**




తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు జాతీయ పతాకం ఆవిష్కరించి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం తెలంగాణ ఉద్యమంలో అమరులైన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళు లర్పించారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతి, అభివృద్ధి కార్యక్రమాలపై మాట్లాడి ప్రజలందరూ రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిల్ సభ్యులు బుషిపాక వాసు, సామ సుజాతయాదవ రెడ్డి, శ్రీమతి జెల్ల ధనమ్మ శ్రీనివాస్, కోడి సుష్మ వెంకన్న, కటకం రమేష్, కో-ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, మొగుదాల సత్తమ్మ వెంకన్న, షేక్ ఖలీల్, షేక్ సలీమా షరీఫ్, వార్డ్ ఆఫీసర్లు జి. శ్రీరాములు, బి. సాయిరాం, ఏ. జగన్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యం . అరవింద్ రెడ్డి, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## సిబ్బంది ని సన్మానించిన సర్పంచ్

వలిగొండ, జూన్ 2 (జనంసాక్షి)

మండలంలోని పులిగిల్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించిన సర్పంచ్ వేముల అనూష మల్లేష్ . అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానించారు. సర్పంచ్ మాట్లాడుతూ... అవతరణ దినోత్సవం సందర్భంగా సిబ్బందిని సన్మానించుకోవడం ఎంతో ఆనందం కరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడ్డేమాన్ దేవేందర్ ,కార్యదర్శి జోగు సైదులు, పాలకవర్గం సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





### తెలంగాణ తల్లి సంకెళ్లను

## తెంచినవీరుడు కెసిఆర్

### మాజీ ఎంపీటీసీ గొరిగే సత్తయ్య

**ఘట్టుపల్, జూన్ 2 (జనంసాక్షి)**

గట్టుప్పల మండలం తెరట్టుపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిపారు. సందర్భంగా బిఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్య క్షుడు బోట్ట సుప్రీం జెండా ఆవిష్కరించారు ఈ సందర్భం గా మాజీ ఎంపీటీసీ గొరిగే సత్తయ్య మాట్లాడుతూ... ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలపై కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజలంద రిని ఏకం చేసి తెలంగాణ తల్లి సంకెళ్లను తెంచిన వీరుడు అని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి సావు నోట్లో తలపెట్టి తెలంగాణను సాధించిన ధీరుడు కేసీఆర్ అని తెలిపారు ఈ కార్యక్రమంలో బరిగెల లింగయ్య బిజిలి రాములు గొరిగే శంకర్ పగిల సైదులు కట్ట స్వామి ఆచ్చిన రాములు ఓర్సు రా ములు ఆచ్చిన మల్లేష్ తిరందాస్ వెంకటేష్ పగిళ్ల అంజయ్య అచ్చిన యాదయ్య తదితరులు బిఆర్ఎస్ కుటుంబ సభ్యులుపాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వలిగొండ, జూన్ 2( జనంసాక్షి )**

భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో మండలంలోని లలిత కలెక్షన్ సెంటర్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. తదుపరి సర్ పైన భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయంలో పార్టీ బి ఎల్ ఏ- 2 ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్ పాల్గొని, సర్ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు విధిగా పాల్గొని, స్థానికత ఆధారంగా ఓటర్లను గుర్తించి సంబంధిత అధికారికి తెలియజేయాలని, సర్ సర్వే పారదర్శకంగా పార్టీలకు అతీతంగా నిర్వహించాలని అధికారులకు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో సార్ అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ మాట్లాడుతూ పార్టీ నియమించిన పోలింగ్ ఏజెంట్లు గ్రామాల్లో జరిగే సర్ సర్వే పైన కూలంకషంగా తెలిసి అధికారులకు సహకరిస్తూ, మరణించిన వారివి, పెళ్లి చేసుకొని వెళ్లిపోయిన వారిని, రెండు ఓట్లు ఉన్నవారివి లేకుండా చూడాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష, మంద నరసింహ, బొడిగె ఆనంద్, పద్మా రెడ్డి, రామ నర్సు, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మందుల లక్ష్మి,పాక పుల్లయ్య, వెంకటేశం,మండల ప్రధాన కార్యదర్శులు లోడే లింగస్వామి గౌడ్, గంగ దారి దయాకర్, మండల పదాధికారులు మందుల నాగరాజు, మందడి రంజిత్ రెడ్డి, ఎదురుగట్ల వెంకటేశం, సందీప్ రెడ్డి, వార్డ్ మెంబర్లు అరుణ్, మాధవి, ఏసీ మోర్చా మండల అధ్యక్షుడు నరసింహ, పార్టీ వివిధ గ్రామాల బి ఎల్ ఏ లు నాగరాజు, వెంకటేశం, నరసింహ, శ్రీనివాస్, పార్టీ నాయకులు దయ్యాల వెంకటేశం, మహేష్, చిన్న మహేష్, మచ్చగిరి, , పాండు రెడ్డి, శ్రీధరు, అంబరీష తదితరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## భద్రాచలం విద్యుత్ ఉద్యోగుల రక్తదానం

**భద్రాచలం జూన్ 02 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యుత్ సంస్థ భద్రాచలం డివిషనల్ కార్యాలయంలో డీఈ జీవన్ కుమార్ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్, రెడ్ క్రాప్ సొసైటీ సహకారంతో మంగళవారం రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు ప్రారంభించి ఆయన మాట్లాడుతూ ప్రపంచం సాంకేతిక రంగంలో ఎంత అభివృద్ధి చెందినప్పటికీ ప్రాణ పరిస్థితుల్లో ఉన్న మనిషికి మరో మనిషి మాత్రమే రక్తదానం చేసి ప్రాణాలు కాపాడగలడన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు నిర్వహించిన ఇలాంటి బృహత్తర కార్యక్రమంలో సంస్థలోని ఒకేసారి 109 మంది విద్యుత్ అధికారులు, సిబ్బంది, ఆన్ మ్యాన్ వర్కర్స్, స్పాట్ బిల్లర్స్, ప్రవేట్ వర్కర్స్, ఎస్ పి ఎం వర్కర్స్ స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎంతో మందికి రక్తదానం చేసి మీరంతా ప్రాణదాతలుగా మారారని అభినందించారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యుత్ సంస్థ ఉద్యోగులను ఆయన పేరుపేరునా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఏ.ఓ శ్రీధర్, ఏడిఈలు నరసింహా రావు, ప్రభాకర్, ఉమామహేశ్వరరావు, వేణు, ఏఈలు కె.రాజారావు, ఉపేందర్, రోహిణి, జ్యోతి, సబ్ ఇంజనీర్స్, భద్రాచలం ఈ ఆర్వో స్టాప్, మణుగూరు ఈఆర్వో స్టాప్, భద్రాచలం డివిజన్ లోని అన్ని సెక్షన్ల ఉద్యోగులు, యూనియన్ నాయకులు వెంకటరాజు, రామకృష్ణ, ఉదయ్, అశోక్, అన్నీ సెక్షన్ల ఏఈలు, వర్క్ ఇన్స్పెక్టర్లు, సీనియర్ లైన్మెన్లు, లైనింగ్ ఇన్స్పెక్టర్లు, లైన్మెన్లు ఆర్టిజన్స్, అన్మండ్ వర్కర్స్, కాంట్రాక్టర్స్, స్పాట్ బిల్లర్స్, పిఏఏ ఒ పిసి ఏలు, ఎస్పిఎం, ప్రవేట్ కార్మికు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం. జూన్ 2. ( జనంసాక్షి):**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సంస్థాన్ నారాయణపురం మండలంలోని కొత్తగూడెం గ్రామపంచాయతీలో అత్యంత వైభవంగా జరిపారు. కొత్తగూడెం గ్రామ సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ మువ్వన్నెల జెండాను ఎగరవేసి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలు వెలకట్టలేవని కొనియాడారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి దుస్తువులు పంపిణీ చేసి సిబ్బందికి గ్రామ ప్రజలకు,వివిధ పార్టీల నాయకులకు,తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాచకొండ సాలమ్మ, పంచాయతీ కార్యదర్శి గంగారం,వార్డు మెంబర్లు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ తెలంగాణపై విషం కక్కుతున్నారు

ఏమిటన్నారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నిధులు, నియామకాలు ఉద్యోగాల కోసమే ప్రత్యేకంగా రాష్ట్రము ఏర్పాటు చేసుకొని అభివృద్ధిలో సాగుతుందని అన్నారు. తెలంగాణలో రాష్ట్రంలో లక్షలాది మంది ఆంధ్ర ప్రజలు ఉన్నప్పటికీ ఐక్యంగా ఉంటూ అభివృద్ధి కొనసాగుతుందని అన్నారు, తెలంగాణతో కోనసీమ ఎండిపోతుందని చెప్పడం విడ్డూరంగా ఉందని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్రం పై విషం కక్కడం దురదృష్టకరమని అన్నారు. తెలంగాణ, ఆంధ్ర ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి ఉంటారని, రాష్ట్రాల విభజనలో చిన్న చిన్న సమస్యలు ఉంటాయని వాటిని పరిష్కరించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, రేగటి రవి, రేగటి వెంకటేశ్వర్లు, నాగం సుధాకర్ రెడ్డి, నల్లు రామచంద్రారెడ్డి, పచ్చిపాల వెంకన్న చామకూరి శ్రీను, మాచర్ల అనిల్, గంగరాజు యాదవ్, కోడి కుమార్, దాసరి శీను, పోలెపాక రామచంద్రు, అనుదీప్, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# సీనియర్ జర్నలిస్టు కూరాకుల గోపి గుండెపోటుతో మృతి

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దిగ్భ్రాంతి

- తండ్రి నడిచిన బాటలోనే చివరిశ్వాస వరకు..
- మృతదేహంపై సీపీఐ ఎర్రజెండా కప్పి ఘన నివాళి
- భౌతికకాయానికి నివాళులర్పించిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు

**"తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి, 'జనంసాక్షి' పత్రిక బ్యూరో ఇన్‌చార్జి, సీనియర్ జర్నలిస్టు కూరాకుల గోపి మంగళవారం గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందారు. మంగళవారం ఉదయం ఛాతీలో నొప్పి రావడంతో తీవ్రంగా బాధపడుతున్న ఆయనను కుటుంబ సభ్యులు ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన వయసు 54 సంవత్సరాలు. భార్య, ఇద్దరు పిల్లలున్నారు. మంగళవారం సాయంత్రమే పాపటపల్లి గ్రామంలో బంధువులు, మిత్రులు, గ్రామస్తుల సమక్షంలో గోపి అంత్యక్రియలు పూర్తయ్యాయి.**



ఖమ్మం/రఘునాథపాలెం, జూన్02 (జనంసాక్షి)
గోపి ఆకస్మిక మృతి పట్ల రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు,రెవెన్యూ, గృహ నిర్మాణం శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గోపి మరణవార్త తెలుసుకున్న మంత్రి పొంగులేటి తీవ్ర విచారాన్ని వ్యక్తపరుస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. జర్నలిజం రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గోపి మరణం తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు సద్గతులు కలగాలని, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జర్నలిస్టు గోపి కుటుంబానికి తాము అన్నివిధాలా అండగా ఉంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

### టీడబ్ల్యూజేఎఫ్ సంతాపం

గోపి ఆకస్మిక మృతి పట్ల ఆ యూనియన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గోపి మృతికి సంతాపం తెలియజేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నానబాల రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్, టీబీజేఏ నగర అధ్యక్షుడు వీఎమ్మార్ వెంకట్, సహాయ కార్యదర్శి చెన్నంశెట్టి రాంబాబు గోపి బౌతిక కాయానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.



### మాజీ ఎంపీ నామ సంతాపం

గోపి మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రంగాల్లో గోపి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన మరణం జర్నలిజం రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శోకసంద్రంలో ఉన్న గోపి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భగవంతుడు గోపి ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని నామ ప్రార్థించారు.

### మాజీ మంత్రి పువ్వాడ సంతాపం

టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి, జనంసాక్షి దినపత్రిక బ్యూరో ఇంఛార్జి గోపీ గుండెపోటుతో మృతిచెందడం పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం వారి కుటుంబానికి, పత్రికా రంగానికి తీరని లోటన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

### ఎర్రజెండా బాటలోనే గోపి..

సీపీఐ సీనియర్ నాయకుడు జర్నలిస్ట్ కురాకుల గోపి అకాల మరణం పార్టీకి, జర్నలిజానికి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని, తండ్రి నడిచిన బాటలోనే చివరిశ్వాస వరకు సీపీఐ ఎర్రజెండాతోనే ప్రయాణించాడనీ సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. గోపి మృతదేహానికి ఆయన స్వగ్రామం పాపటపల్లి గ్రామంలో సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సీపీఐ ఎర్రజెండా కప్పి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోపి జర్నలిస్ట్‌గా సమాజంలో పేద ప్రజల సమస్యలపై తన పెన్నుతో వార్తలు రాసి అనేక సమస్యలను వెలికి తీశారని గుర్తుచేశారు. తన తండ్రి కురాకుల నర్సయ్య 30ఏళ్ల పాటు సీపీఐ సర్పంచ్‌గా, రజబ్ అలీ శిష్యుడిగా గ్రామానికి అనేక సేవలను అందించారని తెలిపారు. ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా తండ్రి ఆశయాల సాధనకు, రజబ్ అలీ చూపిన ఎర్ర బాటలోనే నడిచాడని అన్నారు. గోపి అకాల మరణం పార్టీకి, జర్నలిజానికి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని, ఆయన ఆశయాల సాధనకు పునరంకితం అవ్వడమే గోపికి ఇచ్చే నిజమైన ఘన నివాళి అని గుర్తుచేశారు. నివాళులర్పించిన వారిలో రాష్ట్ర సమితి సభ్యులు షేక్ జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, పోటు కళావతి, జిల్లా సమితి సభ్యులు మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు, బోడ వీరన్న, చింతల రమేష్, ఇటికల రామకృష్ణ, మధోజు శ్రవణ్, నాయకులు, కార్యకర్తలు ప్రొద్దుటూరు వెంకటరెడ్డి, జూల.వెంకటేశ్వర్లు, విష్ణుమూర్తి, లక్ష్మీనారాయణ, ఖాజాభి, ఉషాబాబు పాల్గొన్నారు.



## తొమ్మిది నెలల తర్వాత కుటుంబానికి చేరిన కన్విరామ్

### ఖమ్మం అన్నం ఫౌండేషన్ సేవలకు జగదల్పూర్ పోలీసుల ప్రశంసలు



**ఖమ్మం, (జనంసాక్షి) :** ఖమ్మం జిల్లా టేకులపల్లి బైపాస్ వద్ద మతి స్థిమితం కోల్పోయి సంచరిస్తున్న వ్యక్తిని ఆదుకున్న అన్నం సేవా ఫౌండేషన్ సేవలు మరో కుటుంబంలో ఆనందాన్ని నింపాయి. తొమ్మిది నెలలుగా కనిపించకుండా పోయిన వ్యక్తిని కుటుంబ సభ్యులకు చేర్చడంతో ఆ కుటుంబం భావోద్వేగానికి గురైంది. గత ఏడాది డిసెంబర్ 25న టేకులపల్లి బైపాస్ వద్ద సుమారు 40 ఏళ్ల వయస్సు గల ఓ వ్యక్తి మతి స్థిమితం లేకుండా తిరుగుతుండగా అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు గుర్తించారు. వెంటనే అతడిని ఫౌండేషన్‌కు తీసుకెళ్లి వైద్య చికిత్స చేయించడంతో పాటు ప్రత్యేకంగా సపర్యలు అందించారు. ఇటీవల ఆరోగ్యం మెరుగుపడిన అనంతరం తన పేరు కన్విరామ్ యాదవ్ అని, తల్లి రైబారి కుమారి, తండ్రి కమ్లూరామ్ యాదవ్(మృతి) అని తెలిపాడు. తాము ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బాస్తర్ జిల్లా కర్పవన్ తాలూకా సన్వర గ్రామానికి చెందిన వారమని వివరాలు వెల్లడించాడు. దీంతో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు కన్విరామ్‌ను తీసుకుని జగదల్పూర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పూర్తి వివరాలు అందించారు. పోలీసులు గ్రామ సర్పంచ్‌ను పిలిపించగా, అతడు కన్విరామ్‌ను గుర్తుపట్టి వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. అనంతరం కన్విరామ్ సోదరులు జగన్నాథ్ యాదవ్, పవన్ యాదవ్, కౌదిరామ్ యాదవ్, మోహన్ యాదవ్ జగదల్పూర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. పోలీసుల సమక్షంలో కన్విరామ్‌ను కుటుంబ సభ్యులకు అప్పగించారు. తొమ్మిది నెలల తర్వాత తమ సోదరుడిని కళ్లారా చూసిన కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేకపోయాయి. తమ సోదరుడిని కాపాడి తిరిగి తమకు అప్పగించిన ఖమ్మం అన్నం సేవా ఫౌండేషన్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జగదల్పూర్ పోలీసులు సైతం అన్నం ఫౌండేషన్ సేవలను ప్రత్యేకంగా అభినందించారు.



## కోర్టు ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**భద్రాచలం జూన్ 02 (జనంసాక్షి)**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళ వారం భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్, అడిష నల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో జెండా ఎగురవేశారు. ఈ వేడుకల్లో భాగంగా జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్ జాతీయ జెండాను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలోని చైతన్యాన్ని, త్యాగాలను స్మరించుకుంటూ, రాష్ట్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసన్, జనరల్ సెక్రటరీ పూసాల శ్రీనివాసాచారితో పాటు సీనియర్ న్యాయవాదులు గోడపర్తి నాగరాజు పాల్గొని ప్రసంగించారు. న్యాయవాద వృత్తిలోని నైతికతను, ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకమని, రాజ్యాంగం కల్పించిన హక్కులను సామాన్యులకు చేరవేస్తూ, న్యాయం కోసం నిరంతరం శ్రమించడమే మన అసలైన బాధ్యతని వారు అన్నారు. ఈ వేడుకలు, భవిష్యత్తులో మరింత స్ఫూర్తితో ప్రజాసేవలో ముందడుగు వేయాలన్న సంకల్పంతో ముగిశాయి.

## మండల వ్యాప్తంగా ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### తహసీల్దార్, ఎంపీడీవో, పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ పతాకావిష్కరణ

### అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 2 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండలంలోని తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన ఉద్యమం ఫలితంగానే రాష్ట్రం ఆవిర్భవించిందని, ఆ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా అవతరణ దినోత్సవం



**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 2 ( జనం సాక్షి )**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పెవిలియన్ గ్రౌండ్ లో అమరవీరుల స్థూపం దగ్గర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం ఆధ్వర్యంలో అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె.వి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ముఖ్యంగా విద్యార్థులు , న్యాయవాదులు , ఉద్యోగస్తులు , డాక్టర్లు , వివిధ ప్రజా సంఘాలు మరియు తెలంగాణకు అనుకూలంగా ఉన్న రాజకీయ పార్టీలు పోరాటం చేస్తే గాని ఈరోజు తెలంగాణ రాలేదు . మేధావుల యొక్క మేధో మదనం తెలంగాణ రాష్ట్ర సాధనకు చాలా దోహదపడిందని అన్నారు . ప్రొఫెసర్ జయశంకర్ సార్ సిద్ధాంతం తెలంగాణ సాధనకు మూలం . స్వరాష్ట్రం కోసం 1969 నుండి 2014 వరకు తెలంగాణ ఆత్మ గౌరవం కొరకు ,నీళ్ళు,నిధులు , నియమకాల కొరకు అలుపెరగని పోరాటం చేస్తే గాని ఈ తెలంగాణ ఏర్పడలేదు . తొలి ఉద్యమంలో 369 మంది , మలిదశ ఉద్యమంలో 1200 మంది ఆత్మ బలిదానం చేసుకుంటే కానీ మనకు ఇప్పుడు ఉన్నటువంటి తెలంగాణ రాలేదు . అంటే దాని అర్థం ఏమిటంటే త్యాగాల పునాదుల మీద ఈ తెలంగాణ ఏర్పడిందని ,పోరాటాల పురిటి గడ్డ అయినటువంటి తెలంగాణ రాష్ట్రం అమరవీరుల త్యాగాల వల్ల సిద్ధించింది . ప్రథమ ఉద్యమకారుడైన ప్రకాష్ కుమార్ జైన్ ఖమ్మం గార్లవాసి , మలిదశలో ఉద్యమకారులు శ్రీకాంత్ చారి , ఇషన్ రెడ్డి , యాదన్న , యాది రెడ్డి , రను నాయక్ ఇలా చెప్పుకుంటూ పోతే చాలామంది ఆత్మహత్యలు చేసుకోవడం వల్ల సోనియాగాంధీ తీవ్రమైన మనస్థాపనకు గురై తెలంగాణను ప్రకటించింది . తెలంగాణ అంటేనే ఆత్మగౌరవం . తెలంగాణ అమరవీరుల త్యాగ ఫలితమే ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , తవిడి శెట్టి రామారావు , గుంతేటి వీరభద్రం , పగడాల నరేందర్ , బచ్చుల పద్మాచారి , నెలవెల్లి వెంకటేశ్వరావు , షేక్ అబ్బాస్ , బత్తిన మధుగౌడ్ , లింగనబోయిన సతీష్ , రవిచంద్ర చౌహాన్ , దేవిరెడ్డి విజయ్ , బాలిన భాస్కర్ రెడ్డి , దరిపల్లి వీరబాబు , మోత్కురి వేంకటేశ్వరా చారి , భుక్య శ్రీనివాస్ నాయక్ , దరిపల్లి వీరబాబు , గోవిందు , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి , కోడిరెక్క ఉమాశంకర్ , గాజుల రవి కుమార్ , ఆసిఫ్ , బురాన్ , కోటేశ్ యాదవ్ , బాసాటి హనుమంతరావు , రెడ్డబోయిన వరలక్ష్మి , గ్లోరి , కమలమ్మ , ధనలక్ష్మి , స్వరూప , కోసూరి వీరబాబు , పగడాల నాగరాజు , పగడాల శీను ,గాలి రాము , ఇనుప శీను , లంజేపల్లి బాబు , నార్పొంగు వెంకట్ , పరికపెల్లితి ఎల్లయ్య ,ఎస్ కే యాకూబ్ , సుందర్రావు తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ సంబరాలు





**బూర్గంపహాడ్ జూన్ 02 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం లో మంగళ వారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సంబరాలు అంబరాన్నంటాయి. మండల వ్యాప్తంగా పంచాయతీ కార్యా లయాల్లో సర్పంచ్లతో పాటు తహశీల్దార్, ఎంపీడీవో, ఎంఈవో, వ్యవసాయశాఖ, పంచాయతీరాజ్, ఆర్అండ్ బి, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో అధికారులు జెండా ఆవిష్కరణలు చేసి వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆనాటి ఉద్యమకారులు, చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. తొలుత బూర్గంపహాడ్ అంబేద్కర్ సెంటర్లో ఉద్యమకారులు ఆవి ర్భావ వేడుకలు నిర్వహించి కేక్ కట్చేశారు. సారపాకలో తెలంగాణ తొలిమలిదశ ఉద్యమకారులు పొడియం నరేందర్, మర్రి సాంబారెడ్డి, పారుపల్లి శ్రీనివాస్, తోడేటి సత్యనారాయణ, ప్రసాద్, కాసర్ల దామోదరరెడ్డి, కృష్ణకుమార్, శ్రీపాద రవికుమార్, మోహనరావు, దాసరి సాంబ, నల్లమోతు సురేష్లను సర్పంచ్ కిషోర్నాయక్ సన్మానించారు. ప్రభుత్వ, ప్రయివేటు కార్యా లయాల్లో, మండలంలోని అన్ని పంచాయతీ కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు అంబరాన్నంటాయి. బీఆర్ఎస్ మండల నాయకులు కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగే వేడుకల్లో పాల్గొన్నారు. మండలంలో జరిగిన ఆవిర్భావ వేడుకల్లో తహశీల్దార్ కేఆర్కే ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఎంఈవో యదుసింహరాజు, ఈజీఎస్ ఏపీవో విజయలక్ష్మి, పంచాయతీ సర్పంచ్లు, ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

### ముష్వన్నెల జెండాను ఎగురవేసిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం జూన్ 2 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అత్యంత వైభవంగా జరిగాయి. సంస్థాన్ నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్పంచ్ ముష్వన్నెల జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వేజన్న , పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్,వార్డు సభ్యులు మందుగుల బాలకృష్ణ, సూరపల్లి వెంకటేష్, పందుల యాదగిరి గౌడ్ పట్నం బాలకృష్ణ గౌడ్, సభావత్ రఘు నాయక్, సింగం బిక్షపతి, కట్ల వనజ భాస్కరాచారి, నీళ్ల అనిత శంకర్, మహమ్మద్ హలీమా యూసఫ్ ఖాన్, సింగపంగా ప్రశాంతి రమేష్, మాజీ సర్పంచ్ మాజీ నరసింహ, కారోబార్ పున్ననీ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలువేరు అంజయ్య, రాచకొండ రమేష్, సిపిఐ నాయకులు పల్లె గోపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పాలకూర సతీష్ గౌడ్ క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ వెంకటేష్, రిపోర్టర్ సింగం కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్దుల మురళి, మారగోని శంకర్ గౌడ్, ఎండి పురుషుద్దీన్ (గౌస్ )లింగంపల్లి జంగయ్య, సురపల్లి మోహన్, వివిధ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### కల్లూరు మండలంలో కోలాహలంగా

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మానం








**కల్లూరు జూన్ 2(జనంసాక్షి)**
కల్లూరు మండలం లోని ప్రజలు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు, కోలాహలంగా ఉత్సాహంగా మంగళవారం జరుపుకున్నారు. మండలంలోని పలు ప్రభుత్వ, కార్యాలయాలలో మువ్వన్నెల జాతీయ పతాకాన్ని, అధికారులు ఎగురవేశారు. తెలంగాణ రాష్ట్ర 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కల్లూరు సబ్ కలెక్టర్ డివిజనల్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో తెలంగాణ ఉద్యమకారుల త్యాగ ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. అమరవీరులను స్మరిస్తూ జోహార్లు అర్పించారు. ప్రజలకు పారదర్శకమైన పాలన అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా నూతనంగా ఏర్పడిన కల్లూరు పురపాలక సంఘం కార్యాలయంఆవరణలో మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్,జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో రూరల్ సీఐ ముత్తు లింగయ్య జాతీయ జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో డాక్టర్ రమేష్ ,మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్ మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ పత్తిపాటి నివేదిత రైతు వేదిక కార్యాలయంలో అగ్రికల్చరల్ విస్తరణ అధికారి దీపిక, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ మహేంద్ర బాబు , ,పశు వైద్య శాల ఆవరణలో డాక్టర్ మమత,తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బ్రహ్మేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు., కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి ప్రభాకర్ చౌదరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతు సోదరులకు ప్రజలకు, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు తెలంగాణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో ఆయా పంచాయతీల సర్పంచుల ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజాదేవి , కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధన కోసం ఉద్యమాల్లో పాల్గొన్న తొలి తరం ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తల్లపురెడ్డి నర్సిరెడ్డిని, వ్యవసాయ మార్కెట్ క కార్యాలయ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదే విధంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆశీస్సులతో కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన పొట్రూఅర్జున్ రావు, కల్లూరు పట్టణ అధ్యక్షుడిగా నియమితులైన షేక్ ఉస్మాన్ లను శాలువాలతో ఘనంగా సత్కరించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులను అందరిని సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. ఈ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుపొట్రూఅర్జున్ రావు, సంతాన వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ దారా రంగ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, లక్కినేని కృష్ణ, భాగంప్రభాకర్ చౌదరి, బొల్లం రామారావు, తల్లపు రెడ్డి అనిమిరెడ్డి బైర్ల కాంతారావు, మైనార్టీ నాయకులు షేక్ బాజీ బాయ్, జంగం నరసింహారావు, నోటి కృష్ణారెడ్డి, బొల్లం శంకర్ గౌడ్,నల్లగట్ల పుల్లయ్య, దొడ్డపనేని శ్రీను, పెద్ద బోయిన శ్రీనివాసరావు, షేక్ తురాబు అలీ, లింగన్న పోయిన పుల్లారావు, ఆలకుంట నరసింహారావు, ధారావత్ రవికుమార్, రాహుల్ ప్రియాంక గాంధీ సేన జిల్లా అధ్యక్షులు, తెలంగాణ ఉద్యమకారులు అబ్దుల్ హాబిబ్ , కర్నాటి అప్పిరెడ్డి,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, కౌన్సిల ర్లు ఉబ్బన రాంబాబు, భూక్య రాంబాయి, యాస నాగమణి శ్రీకాంత్, జిల్లెల్ల స్వాతిభాస్కర్ రెడ్డి, డాక్టర్ లక్కీ నేని రఘు, పెదకంటి రామకృష్ణ, దార్ల లక్ష్మీ నరసింహారావు, ఎండి ఇస్మాయిల్ గుండ్ల పుల్లారావు, ఖమ్మం పాటి రాధా, పెద్ద బోయిన లక్ష్మీ నరసింహారావు, కిష్టంశెట్టి లక్ష్మీ ఏడు కొండలు, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు,వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వివిధ రాజకీయ పార్టీల రాజకీయ నాయకులు, అన్ని సామాజిక వర్గాల ప్రజలు తెలంగాణ ఉద్యమకారులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు డిస్కంను ఉపసంహరించుకోవాలి

## నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 2 (జనంసాక్షి)**
రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలు కాపాడుకోవాలని, సార్ (ఓటర్ల జాబితా ప్రత్యేక ధ్రువీకరణ) పేరుతో మైనారిటీలు, దళితులు, ఆదివాసీల ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ఆరోపించారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవనం నందు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ధ్రువీకరణ పత్రాల లేమి కారణంగా పేద ప్రజలు ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు. ప్రజలు ప్రభుత్వాలను ఎన్నుకునే ప్రజాస్వామ్య విధానానికి బదులుగా ప్రభుత్వమే ఓటర్లను ఎంపిక చేసే పరిస్థితికి దేశాన్ని నెట్టివేస్తోందన్నారు. బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య శక్తులన్నీ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు వ్యవసాయ రంగానికి సంబంధించి మాట్లాడుతూ, రైతుల పొలాల్లో విద్యుత్ మీటర్ల ఏర్పాటు, విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే కేంద్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం రైతు డిస్కంను తీసుకొచ్చిందన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతు డిస్కం ద్వారా రైతులు, పేద ప్రజలకు అందుతున్న విద్యుత్ సబ్సిడీలను ఎత్తివేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను ముందుగానే అందుబాటులో ఉంచాలని, నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్ల సరఫరాకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేసి బ్యాంకు రుణాలు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్,కళ్యాణం వెంకటేశ్వరరావు, వై. విక్రమ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు,భూక్య వీరభద్రం, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ,మెరుగు సత్యనారాయణ, యం. గోపాల్ రావు మరియు జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం

**○ప్రతి పేద కుటుంబం సొంతింటి కల నెరవేరుస్తున్న ప్రభుత్వం**

**○లబ్ధిదారుల ఆనందానికి హద్దుల్లేవు**

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 2 (జనంసాక్షి)**
ప్రతి పేద కుటుంబం సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఇందిరమ్మ కమిటీ సభ్యులు వెంకట రామిరెడ్డి, దుబాకుల రాము, గణపతి రెడ్డి, వెంకటరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని నర్సాపురం (రాజపురం) గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని గ్రామ సర్పంచ్‌తో కలిసి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులు ఎంతో అందంగా, నాణ్యతతో నిర్మించుకున్నారని ప్రశంసించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో ప్రతి పేదవాడికి సొంత గూడు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కుటుంబాలు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి పొందనున్నాయని, ప్రజా ప్రభుత్వం ప్రతి ఇంటి కలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.
ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు లాలయ్య, చీపు నాగమణి, గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.





## త్రివేణిలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఖమ్మం, (జనంసాక్షి) :**
స్థానిక త్రివేణి పాఠశాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి త్రివేణి కుటుంబ సభ్యులందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో జెండా ఆవిష్కరణ గావించారు. పలు సంస్కృతిక కార్యక్రమాలని నిర్వహించారు, ప్రత్యేక రాష్ట్ర సాధనకై అమరులైన వారి యొక్క స్మృతులను స్మరించుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ చారిత్రక దినం మనకు ఎంతో గర్వకారణం అని, సబ్బండ వర్గాల ఆకాంక్షలతో ఎన్నో పోరాటాల ఫలితంగా ఏర్పడిన మన తెలంగాణ ప్రగతి పథంలో ముందుకు వెళ్లాలని, సర్వతోముఖాభివృద్ధి చెందాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా, స్వప్న, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### విద్యుత్ ఘాతంతో

# దుక్కి టెద్దు మృతి



**టేకులపల్లి, జూన్ 2(జనంసాక్షి):**
ప్రమాదపు శాత్తు దుక్కిటేద్దు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన సంఘటన మంగళవారం సులానగర్ గ్రామంలో జరిగింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. టేకులపల్లి మండలం సులానగర్ గ్రామానికి చెందిన కోరం సంపత్ అనే రైతుకు చెందిన సుమారు లక్ష రూపాయలు విలువ చేసే వ్యవసాయం చేసే దుకిటేద్దు గాలి దుమారం తో కురిసిన వర్షానికి విద్యుత్ తీగ తెగి ఎద్దు పై పడటంతో అక్కడికక్కడే మృతి చెందింది.



## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

**చంద్రుగొండ, జూన్ 2 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చంద్రుగొండ మండలంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ జగదీశ్వర ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో బి. అశోక్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శివరామకృష్ణ, ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో రేంజర్ కె. తేజస్వి, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ ఈ. రాము, పశువైద్యశాలలో డాక్టర్ వేమూరి సంతోష్ జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దిమ్మె వద్ద మండల అధ్యక్షుడు నల్లమోతు వెంకటరమణ, బీఆర్ఎస్ పార్టీ దిమ్మె వద్ద మండల మాజీ అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, బీజేపీ దిమ్మె వద్ద మండల అధ్యక్షుడు నల్లమోతు రఘుపతిరావు, టీడీపీ దిమ్మె వద్ద మండల అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ జాతీయ జెండాలను ఆవిష్కరించి తెలంగాణ ఉద్యమ అమరవీరులను స్మరించారు.

## అభివృద్ధి ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ఆకాంక్ష

**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత**



మధిర, జూన్ 02 (జనంసాక్షి): అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తుందని, సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతి, సామాజిక భద్రత,మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుంది మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత అన్నారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మధిర మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా జరిగాయి.ముందుగా మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలకి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అభివృద్ధి,ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ఆకాంక్ష అని,ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలొ వార్డు కౌన్సిలర్లు,మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ కార్యదర్శి సిబ్బంది, కార్మికులు,వివిధ రాజకీయ పార్టీకి చెందిన నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**చంద్రుగొండ, జూన్ 2 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం (జేఏసీ) ఆధ్వర్యంలో సోమవారం చంద్రుగొండ ప్రధాన కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. అమరవీరుల స్థూపం వద్ద సంఘం అధ్యక్షుడు గాదె లింగయ్య, ప్రధాన కార్యదర్శి షేక్ జాఫర్ జాతీయ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులకు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బడికల శ్రావణ్ కుమార్, గుగులోతు కృష్ణ, గుగులోతు రామారావు, సుంకర రామారావు, ఎండి జాకీర్, శ్రీరామ్ రమేష్, ఆకుల శ్రీనివాస్, అంచ కృష్ణ, ఎస్కే ముస్తఫా, కుంచపు కన్నయ్య, పాలెపు వెంకటేశ్వర్లు, బానోతు సేవియా, జంపుల రాంబాబు, ఎస్కే అన్వర్, ఎండి నాబీద్‌తో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, ఉద్యమకారులు పాల్గొన్నారు.



## పదవ తరగతి ప్రతిభావంతులకు ఘన సన్మానం



**మధిర, జూన్ 02 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, మాటూరు లో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయు లు శ్రీహరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థు లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన టాప్-10 విద్యార్థులకు మాటూరు పుష్ప గారి సహకారంతో నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. 555/600 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన వేముల సిరి చందనకు రూ.2,000 నగదు బహుమతిని, మిగిలిన తొమ్మిది మంది ప్రతిభావంతు లైన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1,000 చొప్పున గ్రామ సర్పంచ్ రాయభారపు పుల్లారావు గారి చేతుల మీదుగా అందజేశారు. అలాగే ఆంగ్ల ఉపాధ్యాయులు సంక్రాంతి శ్రీనివాసరావు గారు ప్రథమ స్థానం సాధించిన వేముల సిరి చందనకు రూ.1,450, ద్వితీయ స్థానం పొందిన బాణాల సుశాంత్ రామ్‌కు రూ.1,000 నగదు బహుమతులు అందజేశారు. ఆంగ్ల విషయములో 94/100 అత్యధిక మార్కులు సాధించిన ముదిగొండ తేజశ్రీకి ప్రత్యేకంగా రూ.1,000 నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. గ్రామ వాస్తవ్యులు బొర్రా శేషమ్మ గారి ద్వారా కూడా వేముల సిరి చందనకు 1000 రూపాయల నగదును అందజేయడం జరిగింది. సాంఘిక శాస్త్రంలో అత్యధికంగా 98 మార్కులు సాధించిన వేముల సిరి చందనతో పాటు, ద్వితీయ స్థానంలో నిలిచిన బాణాల సుశాంత్ రామ్, రెంటపల్లి రాహుల్ (ఇరువురికి 96 మార్కులు) మరియు 90కు పైగా మార్కులు సాధించిన మరో నలుగురు విద్యార్థులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ పుల్లారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వెంకట రావమ్మ , వైస్ సర్పంచ్, గ్రామ పెద్దలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కొలగాని ప్రసాదరావు, చేడే సునీత, భాగ్య శ్రీనివాసరావు, సంక్రాంతి శ్రీనివాసరావు, ఇబ్రాహీం, శ్రీనివాసరెడ్డి, ఇసాక్, ప్రసాద్ రావు రామరత్నం గ్రామ పెద్దలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**ఎర్రుపాలెం, జూన్ 02 (జనంసాక్షి):** ఎర్రుపాలెం లో తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకలు మంగళవారం అధికారులు ఘనంగా నిర్వహించారు.తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సునీత ఎలిజిబెత్ జెండా ఆవిష్కరించి తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.అలాగే ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, వ్యవసాయ కార్యాలయంలో ఏవో, శివ సాయి ఎంఈఓ, కార్యాలయంలో ఎం.ఈ. ఓ, బి.మురళీమోహన్ రావు, ఎర్రుపాలెం, పోలీస్ స్టేషన్లో, ఎస్సై.రమేష్ కుమార్, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో అంగన్వాడి పాఠశాలలో వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించి తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్, సునీత ఎలిజిబెత్, ఆర్.ఐ, రవికుమార్, రెవెన్యూ సిబ్బంది, ఎంపీడీవో, శ్రీనివాసరావు, కార్యాలయం సిబ్బంది, ఎస్సై.రమేష్ కుమార్, పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి, టీచర్లు, రాజకీయ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.



## జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 2 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా గ్రంథాలయ సంస్థ ఖమ్మం కార్యాలయ ఆవరణలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించబడినవి . ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ ఎం.డి. ఖాదర్ బాబా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ తల్లి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు . ఈ సందర్భంగా చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి మార్గదర్శకులైన మహనీయుల సేవలను కొనియాడారు . ముఖ్యంగా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు . తెలంగాణ ప్రజల ఆకాంక్షలను దేశవ్యాప్తంగా వినిపిస్తూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆయన జీవితాంతం చేసిన కృషి ప్రతి తరానికి ఆదర్శమని అన్నారు . జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు . తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం విద్య , వ్యవసాయం , వైద్యం , మౌలిక వసతులు , సంక్షేమ రంగాలలో విశేష పురోగతి సాధించిందని అన్నారు . ప్రజలకు విజ్ఞానాన్ని అందించడంలో గ్రంథాలయాల పాత్ర అత్యంత కీలకమని , పౌర గ్రంథాలయ శాఖా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంద న్నారు . గ్రంథాలయ భవనాల ఆధునీకరణ , నూతన గ్రంథాల కొనుగోలు , డిజిటల్ సేవల విస్తరణ , పోటీ పరీక్షల అభ్యర్థులకు ప్రత్యేక అధ్యయన సదుపాయాల కల్పన వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు . నేటి యువత పుస్తక పఠనాన్ని అలవర్చుకొని గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు . కొత్త ఉద్యోగ నియామకాల ద్వారా గ్రంథాలయ సేవలు మరింత విస్తృతంగా ప్రజలకు చేరువవడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు . ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ పరిధిలోని కేంద్ర , శాఖ మరియు గ్రామీణ గ్రంథాలయాల అభివృద్ధికి తాము నిరంతరం కృషి చేస్తున్నామని , గ్రంథాలయ సెస్ నిధుల సమర్థ వినియోగం ద్వారా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు . విజ్ఞాన సమాజ నిర్మాణంలో గ్రంథాలయాల పాత్రను మరింత బలోపేతం చేయడానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు . పాఠకులకు నాణ్యమైన సేవలు అందించేందుకు జిల్లా గ్రంథాలయ సంస్థ కట్టుబడి ఉందని, గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారం అభినందనీయమని కొనియాడారు . ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ




కార్యదర్శి శ్రీమతి కె.కరుణ కుమారి , సిబ్బంది సంతోష్ , వి. అఖిల్ , జె. భాస్కరరావు , బాబు , నవీన్ , వెంకటేశ్వర్లు , శ్రీమతి విజయకుమారి , కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు . కార్యక్రమం అనంతరం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకొని జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది .



## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ములకలపల్లి జూన్ 3జనంసాక్షి :**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకునిములకలపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు మాట్లాడుతూ గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు శనగపాటి సీతారాములు,తాండ్ర రాంబాబు, కొండ్రు సుందర్ రావు, గడ్డం నాథనియల్, గడ్డం భవాని, కొండవీటి రాజారావు, పుష్పాల హనుమంతు, బండి కొమరయ్య, ఆదిమూలం యాదగిరి, కుదప శివయ్య, గంగవరపు సుధాకర్, తాటి రవి,కందుకూరి సత్యనారాయణ, కొండ వీటి రాజశేఖర్, పొడియం ప్రేమ్ కుమార్, గడ్డం ఉదయ్, మెచ్చా నాగేశ్వరావు, రింగు బాలకృష్ణ, బజ్జూరి కృష్ణ, బజ్జూరి నాగేశ్వరావు, కుంజా వెంకటేష్, పుష్పాల సాయి, ఐతం రాజు నాగేశ్వరావు, సిద్దెల వెంకటేష్, నల్ల బెల్లి వెంకటేశ్వర్లు, బొర్రా రవి, మిడియం మహేష్, బచ్చల సురేష్, వాడే నర్సింహారావు, వేముల సతీష్, కణితి రమేష్, దేవళ్ల శేషు, దేవల్ల సీమోన్, కాకటి భాస్కర్ రావు,యేసుపాక వెంకటేశ్వర్లు పద్దం వెంకటేష్,తేరా సన్నీ,తాళ్ల శ్రీను తదితరులు ఉన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ కూరాకుల గోపీ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

**ఖమ్మం టౌన్, జూన్ 02(జనంసాక్షి)**

సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంఘం నాయకుడు కూరాకుల గోపి మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రంగాల్లో గోపి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన మరణం జర్నలిజం రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శోకసంద్రంలో ఉన్న గోపి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భగవంతుడు గోపి ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని నామ ప్రార్థించారు.

## జగన్నాథపురం లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ములకలపల్లి జూన్ 02(జనంసాక్షి)**

జగన్నాథపురం పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సర్పంచ్ కుంజా వినోద్ జాతీయ జెండా ఎగుర వేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ భీమా వంటి పథకాలు ప్రారంభించారని ఆయన అన్నారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ జలగం మాధవి, సెక్రెటరీ సునీష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు వేడుకలో పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాలే చౌదరికీ సరైన నివాళీ

**ఖమ్మం కార్పొరేషన్ జూన్ 2 (జనంసాక్షి)**

ప్రజా ఉద్యమనిర్మాణం, పోరాటాలే అమరులకు సరైన నివాళీ అని సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. సుదీర్ఘకాలం కమ్యూనిస్టుపార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శిగా, రైతు సంఘం రాష్ట్ర నేతగా టి.వి.చౌదరి ప్రజా ఉద్యమాలకు నేతృత్వం వహించారని ఆయన తెలిపారు. సి.పి.ఐ సీనియర్ నాయకులు టి.వి.చౌదరి 6వ వర్ధంతిసభ మంగళవారం స్థానిక సి.పి.ఐ కార్యాలయంలో జరిగింది.

ఏనుగు గాంధీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ కమ్యూనిస్టుపార్టీ కుటుంబం నుంచి వచ్చిన టి.వి. చౌదరి యువజన ఉద్యమంలో పనిచేశారని, ఖమ్మం తాలూకా కార్యదర్శిగా, జిల్లా కార్యదర్శి ఖమ్మం జిల్లా బలమైన కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణా నికి ఆయన కృషి చేశారన్నారు. చౌదరి కార్యదర్శిగా ఉన్నప్పుడు సి.పి.ఐ ఖమ్మం జిల్లాలో 9 కిగాను 4 శాసనసభస్థానాలు, 1 పార్లమెంట్ స్థానం గెలుపుతోపాటు రాజ్యసభస్థానంతో అతి పెద్ద పార్టీగా నిలిచిందని హేమంతరావు తెలిపారు. చౌదరి పార్టీ, ప్రజా సంఘాల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యనిచ్చారని ఆయన తెలిపారు. కమ్యూనిస్టుల ఐక్యత పెరుగుతుందని పాలకుల విధానాల కారణంగా ప్రజా పోరాటాలు నిర్వర్తించాల్సిన అవసరం పెరుగుతుందన్నారు. సంపన్నుల సేవలో మునిగి తేలుతున్నమోడీ పాలన నిత్యావసర వస్తువుల ధరలకు రెక్కలొచ్చాయని సామాన్యులు బ్రతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ధరల పెరుగుదల రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10న రాష్ట్ర వ్యాపితంగా కలెక్టరేట్లను ముట్టడించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ వర్ధంతిసభలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్రసమితిసభ్యులు ఎస్.కె. జానిమియా, మహిళసమాఖ్య నాయకులు పోటు కళావతి, బత్తినేని నీరజ తదితరులు పాల్గొన్నారు.

## అంకిత సేవలకు గుర్తింపు

### ఖమ్మం అగ్నిమాపక సిబ్బంది భాస్కరరావుకు రాష్ట్ర సేవా పతకం

**ఖమ్మం, జూన్ 2 (జనంసాక్షి):**



ఖమ్మం అగ్నిమాపక కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న పేద్దగౌడ భాస్కరరావుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక "తెలంగాణ ఫైర్ సర్వీసెస్ సేవా పతకం"ను ప్రదానం చేసింది. విధి నిర్వహణలో చూపిన అంకితభావం, క్రమశిక్షణ, అత్యవసర పరిస్థితుల్లో అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. 2011లో ఫైర్ ఫైటర్‌గా ఎంపికైన భాస్కరరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లందు అగ్నిమాపక కేంద్రంలో సేవలు ప్రారంభించారు. అనంతరం పలు ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం ఖమ్మం ఫైర్ స్టేషన్‌లో సేవలందిస్తున్నారు. అగ్నిప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు, అత్యవసర ఘటనల సమయంలో వేగంగా స్పందిస్తూ ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణలో కీలకంగా వ్యవహరిస్తున్నారని అధికారులు తెలిపారు. సహచర సిబ్బందితో సమన్వయంగా పనిచేస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తున్న భాస్కరరావుకు సేవా పతకం రావడం పట్ల కుటుంబ సభ్యులు, సహోద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజాసేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగుతానని భాస్కరరావు పేర్కొన్నారు.

## గొల్లగూడెం రోడ్ ప్రభుత్వ స్థలాల ఆక్రమణపై విచారణ జరపాలి -వై విక్రమ్

**ఖమ్మం, (జనంసాక్షి):**



ఖమ్మం నగరంలోని గొల్లగూడెం మెయిన్ రోడ్ పై విలువైన ప్రభుత్వ స్థలాలు ఆక్రమణ పై తక్షణమే విచారణ జరిపించి ఆక్రమణ కు గురైన స్థలాలకు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో లకారం ట్యాంక్ బండ్ నుంచి గొల్లగూడెం రోడ్ లో ఆక్రమణ గురైన పలు స్థలాలను పార్టీ బృందం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ ఆనాడు ఐనీ నెంబర్ 58,59 పేరుతో కొద్దిమంది మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రస్తుత ప్రజా ప్రతినిధులు, మరికొద్ది మంది నాయకులు విలువైన ప్రభుత్వ స్థలాలను అక్రమంగా క్రమబద్ధీకరణ చేశారు అని ఆరోపించారు. ఈ అక్రమాలపై ప్రస్తుత ప్రజా ప్రతినిధులకు వివరాలతో సహా వినతిపత్రాలు ఇచ్చినా స్పందన లేదు అని ఆరోపించారు. ప్రస్తుతం ఇప్పుడు కొద్దికాలంగా తిరిగి గొల్లగూడెం రోడ్ లో విలువైన ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి రేకుల షెడ్ లు వేస్తున్నా కార్పొరేషన్ అధికారులు, రెవిన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారు అని విమర్శించారు. ఆనాడు నుంచి ఎన్ఎస్పి ప్రధాన కాల్వ గా ఈ ప్రాంతం అంతా ఇప్పుడు కబ్జాల మయం అయింది అని ఆరోపించారు.

జిల్లా మంత్రులు, కార్పొరేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు తక్షణమే ఈ అక్రమాలపై దృష్టి సారించి విచారణ జరిపించాలి అని డిమాండ్ చేశారు. వెంటనే కబ్జాలకు గురైన స్థలాలకు వెలికి తీసి స్థలాల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వివిధ జీవో ల పేరుతో, వివిధ అక్రమ రిజిస్ట్రేషన్ ల పేరుతో అక్రమంగా కబ్జాలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొంగల తిరుపతిరావు, ౹ాఐ మీరా సాహిబ్, వజేనేపల్లి శ్రీనువాసురావు , పోతురాజు వెంకట్, అమరావతి, చిలకల వెంకటేశ్వర్లు, అంబటిపూడి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య తెలంగాణకై మరో పోరాటం నిర్మించాలి : సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పిలుపు

**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 2 ( జనంసాక్షి)**

సాధించుకున్న భౌగోళిక తెలంగాణలో ప్రజాస్వామిక తెలంగాణకై మరో పోరాటం నిర్మించుకుందామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సివై పుల్లయ్య ఆవుల అశోక్ పిలుపునిచ్చారు. మంగళ వారం ఖమ్మంలో స్థానిక అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరుల కల సహకారమైన రోజు జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అమరవీరుల స్థూపానికి పుష్పగుచ్చాలు చల్లి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ అధ్యక్షతన జరిగిన సభలో సివై పుల్లయ్య, ఆవుల అశోక్ హాజరై మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన జరిగితే నీళ్ళు, నిధులు, నియామకాలు, స్వయంపాలన ఉంటుందని భావించి సుదీర్ఘకాలం పోరాడిన ప్రజలు, నిరాశ నిస్ప్రభాతంతో బ్రతుకుతున్నారని, వాగ్దానాలు చేసి, గద్దెనెక్కిన పాలకులు ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. పనులు చేసుకోవటానికి దొరకక ప్రజలు వలసపోవటం ఆగలేదని, నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు లేక వీధుల పాలవుతున్నారని, రాష్ట్రం రెండు దశాబ్దాల నాటి నుండి అప్పుల కుప్పగా తయారైందని, రాష్ట్ర ఆర్థిక, రాజకీయ సంక్షోభంలో కొరికిపోయిందని పాలకులు నీరోచక్రవర్తి వలె పిడేలు వాయించుకుంటున్నారని వారు విమర్శించారు. ఖమ్మంలో వెలుగుమట్లలో పేదలు నిర్మాణం చేసుకొని నివాసముంటున్న ఇండ్లను దారుణంగా కూల్చివేయడం దుర్మార్గమైన చర్యయ ని, అర్హులైన పేదలకు నివాసం ఉండటానికి స్థలాలను చూపించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాదులో పేదలు నివాసం ఉంటున్న ఇండ్లను హైడ్రా పేరుతో కూల్చి వేసి, అనాధలుగా వెలగొట్టారని దిక్కుతోచని స్థితిలో ఎక్కడ ఉండాలో తెలియని పరిస్థితిలో తల దాచుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇది ప్రభుత్వం యొక్క అనాలోచితమైన చర్యని ఇప్పటికైనా హైడ్రాను నిలిపివేయాలని, ధనవంతులు ఆక్రమించుకున్న చెరువులు ప్రభుత్వ భూములను విడిపించడానికి ప్రభుత్వం దృష్టి పెట్టాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత ప్రాజెక్టులను నిర్మిస్తామని వేల కోట్ల రూపాయలు బడ్జెట్లో కేటాయించుకొని ప్రాజెక్టులను నిర్మించకపోగా అవినీతి పేరుతోనే కోట్ల రూపాయలు దండుకున్నారని, సాగునీరు, త్రాగునీరు అందించడంలో బి ఆర్ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలమైన వారు విమర్శించారు. రైతాంగం పండించిన పంటలను ప్రభుత్వ కొనుగోలు చేయకపోవడం వలన రోడ్లమీద ఆరబోసుకొని రైతులు కాపలాగా ఉంటున్నారని, నాన్న అవస్థలు పడుతున్నారని ప్రభుత్వం దృష్టి పెట్టి రైతుల పంటలను తక్షణమే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకి ఇందిరమ్మ ఇండ్లను, స్థలాలను మంజూరు చేసి, ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ విలువైన ప్రాణాలర్పించిన అమరవీరుల ఆశయాలైనటువంటి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటాలు నిర్మించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి, పార్టీ ఖమ్మం డివిజన్ నాయకులు కే శ్రీనివాస్, పార్టీ నగర కార్యదర్శి పి శోభ, జాలాది లెనిన్, బుల్లి కొమరయ్య రామనాథం, ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా కార్యదర్శి జె భరత్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడుటీ లక్ష్మణ్, టీ మురళి




కృష్ణ,నగర అధ్యక్ష కార్యదర్శులు ఎం రవీందర్,జి అశోక్, డి చంద్, ఆవుల వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పట్ల వివక్షత చూపుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

○ కార్పొరేట్ శక్తుల చేతుల్లో కీలుబొమ్మలుగా పాలకులు.. ○ ఏఐకేఎంఎస్ రాష్ట్ర నేత కోటేశ్వరరావు..






**బూర్గంపహాడ్ జూన్ 02 (జనంసాక్షి)**
రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివక్షత చూపుతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఈ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు దొందు దొందేనని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వి కోటేశ్వరరావు, (ఏఐకేఎంఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న లు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏఐకే ఎంఎస్ 2 మహాసభ కామ్రేడ్ నంబూరి సీతారామారావు నగర్ లో జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ తుపాకుల నాగేశ్వర అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో వక్తలుగా వి కోటేశ్వరరావు, మండల వెంకన్న మాట్లాడుతూ పాలకులు అధికారంలోకి రావడం కోసం ఓట్ల కోసం రైతులకు అనేక హామీలు ఇచ్చారని, ఏ ఒక్క పాలకుడు రైతులకు ఇచ్చిన హామీని అమలు చేయలేదని వారు పిలుపునిచ్చారు. గత 12 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని పండించిన పంటకు మద్దతు ధర కల్పిస్తామని స్వామినాథన్ సిఫారసులు అమలు చేస్తామని చెప్పి అసలు ఎంఎస్పీని అమలు చేయడం లేదని వారన్నారు. అంతేకాకుండా అమెరికా నుండి అధిక మొత్తంలో దిగుమతి చేసుకుంటున్న పత్తి, ఇతర వాటికి సుంకం లేకుండా చేయడం మనదేశంలో పండించే పత్తి ఎకరానికి ఐదు కింటాలే కొంటామని మన ప్రభుత్వం ప్రకటించడం వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పడానికి కుట్ర పన్నుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తడిసిన పంటతో సహా మొత్తం కొంటామని చెప్పి ఇప్పటివరకు ధాన్యాన్ని కొనకుండా మార్కెట్లో ఉన్న పత్తి మొక్కజొన్న వరిని లారీలు లేవనే పేరు తోటి నిల్వచేసి బయట దళారీలకు తక్కువ రేటుకు అమ్ముతున్నారని, ఒక దందా నడుస్తుందని వారన్నారు. రైతుల గురించి రైతు సమస్యల గురించి వారు పడుతున్న కష్టాల గురించి మాట్లాడితే రాష్ట్రం మీద కేంద్రం, కేంద్రం మీద రాష్ట్రం చెప్పుకోవడమే సరిపోతుంది తప్పితే నిజంగా రైతంగాన్ని అభివృద్ధిపరిచే చర్యలు ఒక్కటి కూడా లేవని, ఈ రెండు ప్రభుత్వాలు దొంగలుగా వ్యవహరిస్తున్నాయన్నారు. కిందిస్థాయిలో వివాదాలు ఉన్నట్టుగా శత్రుత్వంగా నటిస్తున్న కేంద్ర స్థాయిలో మాత్రం స్నేహ సంబంధాన్ని కొనసాగిస్తున్నారని వారు విమర్శించారు. ఈ మహాసభ కి ముందుగా కామ్రేడ్ తుపాకులు నాగేశ్వరావు జెండా ఆవిష్కరణ చేయగా అమరవీరుల సంతాప తీర్మానాన్ని జిల్లా కార్యదర్శి ఏ చంద్రారెడ్డి ప్రవేశపెట్టారు.

**ఏఐకేఎంఎస్ పోరాటాల ఫోటో ఎగ్జిబిషన్**
ఏఐకేఎంఎస్ జిల్లాలో చేసిన ఉద్యమ కార్యకలాపాలను ఫోటో ఎగ్జిబిషన్ ను ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్కె ఉమర్, కుంజా కృష్ణ, సుర్ణపాక నాగేశ్వరరావు, కొమరం సత్యనారాయణ, కల్తి వెంకటేశ్వర్లు, పూణెం రంగన్న, ఎదలపల్లి సత్యం, ఎట్టి నరసింహారావు, ముసలి సతీష్, జక్కుల రాంబాబు, గడ్డం లాలయ్య, వైయస్ రెడ్డి, పావురాల లాలయ్య, గుగులోతు రామచంద్రు, ప్రణయ్ కుమార్, మెస్ గోపాల్, ఆదిలక్ష్మి, రాజమ్మ, నాగమణి, మాలు, గొగ్గల రాజు, జగ్గన్న, సదన్న తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడులో ఘనంగా ఆవిర్భావ వేడుకలు

**మునుగోడు, జూన్ 2, (జనంసాక్షి)**
13వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మునుగోడు లో ఘనంగా జరిగాయి. మునుగోడు ఎ మ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అత్యంత వైభవంగా ఈ వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర ప్రస్థానాన్ని, వారసత్వాన్ని గౌరవించేందుకు స్థానిక నాయకులు, ప్రభుత్వ అధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ఎంఆర్ఓ నరేష్ ఎంపిడిఓ విజయ భాస్కర్ సంయుక్తంగా జాతీయ జెండాను ఆవిష్కరించి సామూహికంగా "జయ జయహే తెలంగాణ" రాష్ట్ర గీతాన్ని ఆలపించారు స్థానిక పోలీసు దళ సభ్యులు నాయకులతో సమన్వయం చేసుకుని జెండాకు లాంఛనప్రాయంగా వందనం సమర్పించారు. అమరులకు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నన వారు మండల అధికారులు ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, పాల్వా చెన్నారెడ్డి, ఎండి అన్వర్ ,సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహా గౌడ్ , మాజీ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి ,ఆరెళ్ల సైదులు, దుబ్బాక ప్రభాకర్ , పోలే అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో బెల్టు షాపులు స్వచ్ఛందంగా మూసివేయాలి

**పీపల్ పహాడ్ ఉపసర్పంచ్ శ్రవణ్ గౌడ్**



చౌటుప్పల్ జూన్ 2(జనంసాక్షి)
బెల్టు షాపుల నిర్వహణ వలన నిరుపేద కుటుంబాలు విచ్చిన్నం అవుతున్నా యని, కళ్ళముందే మద్యం కనిపించటంతో నిరుపేదలు మద్యానికి బానిస అవుతున్నారని వెంటనే బెల్టు షాపులు మూసివేయాలని పీపల్ పహాడ్ ఉపసర్పంచ్ బకనగారి శ్రవణ్ గౌడ్ అన్నారు, ఇప్పటికే యువత మద్యం మత్తుకి అలవాటు పడుతున్నారని బెల్టు షాపులు నివారించకపోతే యువత కూడా మద్యానికి బానిసయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.



## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**నేరేడుచర్ల జూన్ 02( జనంసాక్షి):**
పట్టణం మండలంలో, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కొణతం చిన వెంకట్ రెడ్డి, మార్కెట్ కార్యాలయంలో, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురగి సైదులు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సోమసుందర్ రెడ్డి,మార్కెట్ ఛైర్మెన్ బెల్లంకొండ విజయ లక్ష్మి, వ్యవసాయ అధికారి కార్యాలయంలో, ఏవో జావేద్, బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో, కొణతం నాగిరెడ్డి, చింతకుంట్ల రాజేష్ రెడ్డి, పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో న్యూ అరబిందో డిగ్రీ కాలేజీలో కరస్పాండెంట్ కట్ట ప్రవీణ్ కుమార్ రెడ్డి, జాతీయ జెండాను ఎగుర వేశారు. తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పరిశీలన

**రూలర్ జోన్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి**

**ఆలేరు జూన్ 2 జనంసాక్షి**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం మాటూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న 33/11 కేవీ సబ్ స్టేషన్ పనులను రూలర్ జోన్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి మంగళవారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ సబ్ స్టేషన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారు లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి జిల్లా ఎస్సీ సురేష్,డి ఈ వెంకటేశ్వర్లు, ఆలేరు ఏ డి ఈ వీర్య నాయక్, కన్స్ట్రక్షన్ డి ఈ రవీందర్, ఏ ఈ అనిల్, మోట కొండూరు ఏఈ సుజన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**ఏదులాపురం మున్సిపాలిటి కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన వైస్ చైర్మన్‌తమ్మినేని నవీన్..**

**ఖమ్మం రూరల్, జూన్ 2 (జనంసాక్షి)**
ఖమ్మం రూరల్ మండలంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఏదులాపురం మున్సిపాలిటి కార్యాలయంలో జాతీయ జెండాను వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సాధనలో 1200 మంది విద్యార్థులు ఆత్మబలిదానాలు చేసుకున్నారని వారి త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యిందన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ రాష్ట్రంలో ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చి రాష్ట్ర సాధనకు ముందకొచ్చారని గుర్తు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపాలిటి కమిషనర్ ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు కడవ నవీన్‌కుమార్, బానోత్ భాస్కర్, దండి రంగారావు, భూక్య ఫూల్‌చంద్‌నాయక్, బుర్రా మహేష్, బానోత్ నాగేంద్రప్రసాద్, బోయిన కుమారి, బానోత్ దివ్య, దండి శ్రీజ, మాలాది శిరీష, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఆర్ఐ శ్రీధర్‌రెడ్డి, టీపీఓ సతీష్ తదితరులు పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వినయేందర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రవికుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆటోనగర్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక నాయకులు బత్తుల సోమయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఖమ్మం రూరల్ పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహసిల్దార్

**తుర్కపల్లి ,జూన్ 2 (జనంసాక్షి)**



తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు దత్తాయి పెల్లి ఇబ్రహీం పూర్ గ్రామాల్లోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం తాసిల్దార్ రవికుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని త్వరగా రవాణా చేస్తూ గోదాములకు తరలిస్తున్నట్లు తెలిపారు. మిగిలిన ధాన్యాన్ని త్వరలో గోదాములకు తరలించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిపిఓ పాహిం ,రైతులు కళాశికం సుదీర్ ,జీవిలికపల్లి రాములు, గుండబోయిన మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## స్మార్ట్ మీటర్ల పేరుతో మీటర్లు బిగించే ఆలోచన విరమించుకోవాలి

**తుంగతుర్తి జూన్ 2 (జనంసాక్షి)**

స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రీపెయిడ్ మీటర్లు బిగించే ఆలోచన రాష్ట్రప్రభుత్వం విరమించుకోవాలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ తాడికొండ సీతయ్య అన్నారు, మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా మెయిన్ రోడ్డుపై టిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతు డిస్కం నిర్మాణాన్ని ఆపివేయాలని అన్నారు, ఏదో ఒక వంక సాకుతో ఉచిత విద్యుత్తు ఎత్తివేస్తే తమ పార్టీ ఆధ్వర్యంలో మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ రైతులకు ఇవ్వవలసిన రైతు భరోసా నిధులు ఇవ్వడం లేదని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, సర్పంచులు ఎల్లయ్య ,శ్రీనివాసరెడ్డి, వెంకటమ్మ, కర్ణాకర్, మెదడుల రమేష్, నాయకులు సింహాద్రి. వెంకట్. రాములు ,రవి, రవి నాయక్. భగవాన్, వెంకట్ నర్సు. రాములు. మల్లెపాక్ రాములు, జానీ ,శంకర్, నాగయ్య. బర్ల సోమన్న. దశరథ. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కారుల ఆకాంక్షలను నెరవేర్చాలి

### 2009 ఉద్యమకారుల డిమాండ్

**తుంగతుర్తి జూన్ 2 (జనంసాక్షి)**

తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని 2009 తెలంగాణ ఉద్యమకారులు కోరారు, మంగళవారం మండల కేంద్రంలో జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని రాష్ట్రం సిద్ధించడం కోసం అనేక త్యాగాలు చేసి పోరాడిన ఉద్యమకారులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు, రాష్ట్ర సాధనలో ఎందరో యువకులు ఆత్మ బలిదానాలు చేసుకున్నారని అనేకమంది ఉద్యమ సమయంలో తెలంగాణ ఉద్యమకారులపై కేసులు నమోదయి జైలుకు కూడా వెళ్లారని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి సరైన న్యాయం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కాలయాపన చేసి చివరికి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు కేశవరావు కమిటీ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు, తెలంగాణ ఉద్యమములో వంట వార్పు, రోడ్ల దిగ్బంధన, తెలంగాణ ధూమ్ ధామ్ తదితర కార్యక్రమాలు చేసి తెలంగాణ ప్రజలను చైతన్యవంతులు చేసిన పాత్ర మరువలేనిదని అన్నారు, ఉద్యమ సమయంలో అనేక మంది యువకులు పోలీసుల దెబ్బలు తిని జైలు కూడా వెళ్లారని అన్నారు, రాష్ట్ర సాధించిన అనంతరం ఉద్యమకారుల బతుకులు బాంచన్ బతుకులుగా మారాయని అన్నారు. ఇప్పటికే అనేకమంది తెలంగాణ ఉద్యమ కారులు వివిధ జబ్బులతో అనారోగ్యాలతో మరణించారని అన్నారు ఇప్పట 'కైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తెలంగాణ ఉద్యమంలో అమరులైన కుటుం బాలతో పాటు ఉద్యమంలో క్రియాశీలకమైన వారిని గుర్తించి వారికి నెలకు 25 వేల పెన్షన్, మరియు 250 గజాల ఇంటి స్థలము, ప్రతి ఉద్యమకారుడికి ఉచిత బస్సు పాస్ సౌకర్యం, హెల్త్ కార్డు కల్పించాలని డిమాండ్ చేశారు, అలాగే తెలంగాణ ఉద్యమకారుల కోసం పది వేల కోట్లతో సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జేపీసీ ఉద్యోగ కారుల గౌరవాధ్యక్షులు పాలవరపు సంతోష్, నాయకులు ఎండి నసీరుద్దీన్, దుగ్యాల రవీందర్రావు, ఎల్లబోయిన బిక్షం, కటకం వెంకన్న, ఎండి జానీ, బిడిద రాములు, భగవాన్, చెన్నా రామ్మూర్తి, శీలం మల్లయ్య, చింతకుంట్ల వెంకన్న, గులోతుపాపులు, యాకయ్య, దేశ మల్ల భాగ్యమ్మ, సుధాకర్ రెడ్డి, పుల్లయ్య, కాసం మల్లయ్య, ఆకారపు రామయ్య, తదితరులు పాల్గొన్నారు





## ఉద్యమ నేత గాదెకు ఘన సన్మానం

**బీబీనగర్ (జనంసాక్షి):**

తెలంగాణ మలిదశ ఉద్యమంలో 2001 నుంచి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో క్రియాశీలకంగా పనిచేసిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత గాదె నరేందర్ రెడ్డిని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. బీబీనగర్ మండలం లక్ష్మీదేవి గూడెం గ్రామానికి చెందిన గాదె నరేందర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలోనే కొనసాగుతూ జిల్లాలో జరిగిన మలిదశ ఉద్యమ పోరాటాలు పలు కార్యక్రమాలలో కేసీఆర్, ఇతర ప్రధాన నేతలతో కలిసి పనిచేశారు. బీఆర్ఎస్ పార్టీలోని మూడుసార్లు రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీగా, మరో మూడుసార్లు రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన నరేందర్ రెడ్డి ఉద్యమ కాలంలో జరిగిన రైలు రోకో ఇతర పోరాటాలలో పలు కేసులో జైలుకు సైతం వెళ్ళడం,2001 నుంచి పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ తన సేవలను అందించడం గొప్ప విషయమని బీఆర్ఎస్ నేతలు గుర్తుచేస్తూ అభి నందనలు వ్యక్తం చేశారు. సన్మాన కార్యక్రమంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత పైల శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పెద్దవూరలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**పెద్దవూర, జూన్ 02 (జనంసాక్షి)**

నల్లగొండ జిల్లా పెద్దవూర మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది జాతీయ పతాకాన్ని ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, ఉద్యమకారులు తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ... ఎందరో మహానుభావుల త్యాగాల ఫలంగానే ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని కొనియాడారు. ఈ వేడుకల్లో ఎంపీడీవో ఉమాదేవి తాసిల్దార్ ఖాసీం నాయక్ డిప్యూటీ తాసిల్దార్ శ్రీదేవి రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) అభిబ్, పెద్దవూర సర్పంచ్ వెంకటయ్య గౌడ్ ఉపసర్పంచ్ ఉదయ్ పంచాయతీ కార్యదర్శి విజయకుమార్ వివిధ ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు పక్షపాతి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

### వర్టూరులో ఐలన్న చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేసిన అన్నదాతలు!



**మోటకొండూరు, జూన్ 02 (జనంసాక్షి):**

"రైతు అభివృద్ధే గ్రామాభివృద్ధికి పునాది" అనే లక్ష్యంతో పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య చిత్ర పటానికి మోటకొండూరు మండల పరిధిలోని వర్టూరు గ్రామ ప్రజలు, రైతాంగం ఘనంగా పాలాభిషేకం చేశారు. వర్టూరు గ్రామంలో నూతనంగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయించి, వడ్ల కొనుగోలు ప్రక్రియను ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా పూర్తి చేయించినందుకు కృతజ్ఞతగా మంగళ వారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, రైతులు మాట్లాడుతూ గతంలో ధాన్యం అమ్ము కోవడానికి పక్క ఊర్లకు, మార్కెట్లకు తిరిగి రవాణా ఖర్చులు భరిస్తూ కాలయాపన చేయాల్సి వచ్చేదన్నారు. కానీ, ఈసారి ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న ప్రత్యేక చొరవతో వర్టూరులోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు కావడంతో స్థానికంగానే పంటను విక్రయించుకునే అవకాశం లభించిందన్నారు. వడ్ల కొనుగోలు ప్రక్రియను ఎక్కడా తూకాలలో తేడాలు లేకుండా అత్యంత పారదర్శకంగా, సజావుగా నిర్వహించడంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. తమకు అండగా నిలిచిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్నకు, ప్రభుత్వ అధికారులకు, ఐకేపీ, గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులకు, సిబ్బందికి గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా రైతు సంక్షేమానికి ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గట్టికొప్పుల సరితా మచ్చేందర్ , ఉప సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం, విఓఏ , విఓ కమిటీ సభ్యులు, వార్డు మెంబర్లు మరియు గ్రామ రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాటేపల్లిలో అట్టహాసంగా 'బడిబాట' కార్యక్రమం..

### ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుంది: హెచ్ఎం మంజుల, సర్పంచ్ జయమ్మ



**మోటకొండూరు, జూన్ 02 (జనంసాక్షి):**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడమే లక్ష్యంగా మండల పరిధిలోని కాటేపల్లి గ్రామంలో "బడిబాట" కార్యక్రమాన్ని మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు. కాటేపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు (హెచ్ఎం) మంజుల, సర్పంచ్ పచ్చిమట్ల జయమ్మ మదార్ గౌడ్,స్కూల్ చైర్మన్ ఎమ్మే కీర్తన కృష్ణ కలిసి జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మంజుల మరియు సర్పంచ్ జయమ్మ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్ మరియు మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య అందుతుందని, కాబట్టి తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించి పాఠశాలల బలోపేతానికి సహకరించాలని కోరారు. అనంతరం గ్రామంలోని వీధుల్లో ఉపాధ్యాయులు, నాయకులు, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి బడిబాటపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ విద్యా చైతన్య కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం శంకర్, లావణ్య, నిరోష, ఉప సర్పంచ్ వల్లాల పుష్పలత వెంకటేష్, మైనార్టీ సెల్ నాయకులు ఎమ్.ఏ. రహీం, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు శివరాత్రి మత్స్యగిరి, మేహరాజ్, ప్రదీప్ మరియు పాఠశాల విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకుకు శంకుస్థాపన

## అత్యవసర రోగులకు ప్రాణాధారంగా నిలవనున్న ఆధునిక కేంద్రం:ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి, జూన్ 2 (జనంసాక్షి)**
జిల్లా కేంద్రమైన భువనగిరిలో అత్యవసర పరిస్థితులు, ప్రమాద బాధితులు, థలసేమియా రోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక ఇరిగేషన్ కార్యాలయ ఆవరణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించనున్న బ్లడ్ బ్యాంకు భవనానికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో బ్లడ్ బ్యాంకు లేకపోవడంతో అత్యవసర రోగులు, ముఖ్యంగా థలసేమియా బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం 990 గజాల స్థలాన్ని కేటాయించిందని, ఈ ప్రాజెక్టు పూర్తి అయితే వేలాది మంది రోగులకు ఉపయోగపడుతుందని అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి-భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి. లక్ష్మీనరసింహారెడ్డి, జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, డివిజన్ చైర్మన్ సద్ది వెంకటరెడ్డి మాట్లాడుతూ, సెంటర్ ఎస్ సాఫ్ట్‌వేర్ సంస్థ అధినేత పి. శ్రీధర్ రెడ్డి బ్లడ్ బ్యాంకు భవన నిర్మాణానికి రూ. 2 కోట్ల విరాళాన్ని ప్రకటించడం అభినందనీయమన్నారు. ఏడాది లోపే నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల, ఆర్డీవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఆవస్ ఉర్



రహమాన్ చిస్తీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్, కుక్కదూగు సోమయ్య, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కూర వెంకటేష్, ఎండి లాయక్ అహ్మద్, ఖుర్షీద్ అలీ, రెడ్ క్రాస్ జిల్లా డైరెక్టర్లు జంపాల అంజయ్య, రాంబాయమ్మ, ఎస్కే హమీద్, పి. శ్రీనివాస్ రెడ్డి, వరలక్ష్మి, క్రిస్టోఫర్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణరాష్ట్రం: ఎమ్మెల్యే బత్తుల

**జనంసాక్షి, మిర్యాలగూడ :**
అమరవీరుల త్యాగాల ఫలితమే నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రామని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం నాడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ లో అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించిన అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లోనియోజకవర్గం లోని ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరుల త్యాగాలు వెల్లకట్టలేనివని,ఎంతోమంది విద్యార్థుల బలిదానాలతోనే తెలంగాణ రాష్ట్రం సిద్దించినదని వారి ఆశయ సాధన కోసం మనమందరం పాటుపడాలని అన్నారు. 4 కోట్ల తెలంగాణ ప్రజల ఆశలను, ఆకాంక్షలను అర్థం చేసుకొని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన సోనియాగాంధి గారికి కృతజ్ఞతలు తెలియజేసారు. ×గాంధీ చూపిన అహింసా, అంబేద్కర్ చూపిన సమానత్వం, పూలే చూపిన బహుజన వికాసం తోనే తెలంగాణ





పురోభివృద్ధి అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ మున్సిపల్ కాంప్లెక్స్ నందు ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ, బాబా సాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావు పూలె ల విగ్రహాలను ఎమ్మెల్సీ శంకర్ నాయక్,మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధాబాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీషానవీన్, సామాజిక వేత్త డాక్టర్ రాజు లతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఐ ఐ టీ లో 32 వ ర్యాంక్ సాధించిన అడవిదేవులపల్లి మండలం బంగారి కుంట తండకి చెందిన క్రిష్ణ ప్రసాద్ కి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. మిర్యాలగూడ పట్టణం లో నిర్మిస్తున్న గౌడ సంఘం భవనానికి 10 లక్షలు,ఎల్ ఐ సి ఏజెంట్స్ అస్సోసియేషన్ భవనానికి 6 లక్షలు, జాప్తివీరప్పగూడెం లో నిర్మిస్తున్న రామాలయం కి 5 లక్షలు,దామరచర్ల లో నిర్మిస్తున్న గంగమ్మ గుడికి 10 లక్షల ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

# పెద్దల వద్దకు - ప్రోటోకాల్ వివాదం

- ◆ పంతానికి దిగిన కాంగ్రెస్, బిఆర్ఏస్ నాయకులు
- ◆ మాజీ మంత్రి హరీష్ రావుతో ఎస్పీకి ఫోన్ చేయించిన బీఆర్ఎస్ నాయకులు
- ◆ ఎమ్మెల్యే కుంభం పై ఒత్తిడి పెచ్చిన కాంగ్రెస్ నాయకులు

**బీబీనగర్ (జనంసాక్షి):**
బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో సోమవారం జరిగిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో తలెత్తిన ప్రోటోకాల్ వివాదంలో గ్రామ కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పంతాలకు దిగడంతో ఇరు పార్టీల పెద్దల వరకు చేరింది. అధికారికంగా చేపట్టిన కార్యక్రమం కావడంతో గ్రామ సర్పంచ్ ను కాదని ఎలాంటి ప్రోటోకాల్ కు సంబంధంలేని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గృహప్రవేశ రిబ్బన్ కటింగ్ చేయడంపై ముదిరిన వివాదం తారా స్థాయికి చేరింది. మంగళవారం బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి హరీష్ రావును కలిసి గ్రామంలో జరిగిన ప్రోటోకాల్ వివాదాన్ని వివరించారు. కేవలం ప్రతిపక్ష పార్టీ అయినా మహిళా సర్పంచ్ అని ప్రోటోకాల్ పాటించకుండా అవమానించడమే కాకుండా, కాంగ్రెస్ నేతలు అధికారాన్ని అడ్డం పెట్టుకొని బీఆర్ఎస్ నాయకులను పోలీసులచే కొట్టించారని హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో హరీష్ రావు జిల్లా ఎస్పీకి స్వయంగా ఫోన్ చేసి జరిగిన గొడవపై మాట్లాడినట్లు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఏకపక్షంగా వ్యవహరించకుండా చూడాలని కోరినట్లు బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ నాయకులు గతంలో గొడవలను మనసులో పెట్టుకొని దురుసుగా ప్రవర్తిస్తూ గృహప్రవేశ కార్యక్రమాన్ని అడ్డం పెట్టుకొని గొడవకు దిగి మా పై దాడి చేశారని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో మాజీ మంత్రి హరీష్ రావు ఎంట్రీ కావడంతో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకుల ఒత్తిడి మరింత పెరిగినట్లు అయింది. తమపై అకారణంగా బీఆర్ఎస్ నాయకులే చేయి చేసుకొని తిరిగి మా పై కేసు పెట్టారని వారిపై చట్టపరమైన చర్యలు ఉండేలా గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎస్పీతో ఎమ్మెల్యేతో పాటు మంత్రి సైతం మాట్లాడినట్లు సమాచారం. గ్రామంలో జరిగిన గొడవపై ఇరువర్గాలను ఎస్పీ తమ కార్యాలయానికి పిలిపించి విచారించారు.

# అమరవీరుల త్యాగాలతోనే తెలంగాణ ఆవిర్భావం

## బంగారు తెలంగాణ సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
## మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీవాణి రవికుమార్

**భువనగిరి, జూన్ 2 (జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరవీరులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలకు అనుగుణంగా బంగారు తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర



ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం భువనగిరి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో చైర్‌పర్సన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, అరవై ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ప్రతీకగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి నేటితో 12 వసంతాలు పూర్తి చేసుకుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్ చిస్తీ, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ కె. చంద్రప్రకాశ్ రెడ్డి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పీలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డిలను కలిసిన పాశం గోపాల్ రెడ్డి

**గుర్రంపోడు జూన్ 2 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్గొండ జిల్లాలో రాజకీయ సందడి నెలకొంది. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి మంగళవారం జిల్లాకు చెందిన పలువురు ముఖ్య నేతలను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.



రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయన మాజీ మంత్రి, ప్రస్తుత సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డిని ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డిని కూడా మర్యాదపూర్వకంగా కలిసి కాసేపు ముచ్చటించారు.రాజకీయ అంశాలపై చర్చ:ఈ సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ప్రస్తుత రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతం, భవిష్యత్తు కార్యాచరణపై నేతల మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. నియోజకవర్గాల్లో పార్టీ క్యాడర్‌ను చురుగ్గా ఉంచడం, ప్రజా సమస్యలపై నిరంతరం అందుబాటులో ఉండటంపై మాట్లాడారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున బిఆర్ఎస్ ముఖ్య నేతలు ఇలా ఒకచోట చేరి చర్చించడం స్థానిక పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**యాదగిరిగుట్ట జూన్ 2 (జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. యాదగిరిగుట్ట లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం తో పాటు మున్సిపల్ కార్యాలయం ముందు జాతీయ జెండాను ఆవిష్కరించారు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య. అలాగే ప్రభుత్వ కార్యాలయాల వద్ద, పార్టీల కార్యాలయాల వద్ద జాతీయ జండా ఆవిష్కరణ జరిగింది. ఆవిష్కరణ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆవిష్కరణ కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నేతలు పాల్గొన్నారు. యాదగిరిగుట్ట మండలంలోని అన్ని గ్రామాలలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. అలాగే యాదగిరిగుట్ట కొండపైన ఈఓ క్యాంప్ ఆఫీస్ వద్ద జాతీయ జండా ఆవిష్కరణ చేశారు.



# తక్షణమే సీఎంఆర్ బియ్యాన్ని సేకరించాలి

## పూసల గోడౌన్‌ను సందర్శించిన ఎమ్మెల్యే కుంభం



**వలిగొండ, జూన్ 2 (జనంసాక్షి)** గోడౌన్ కు సంబంధించి వివరాలను పర్యవేక్షకులను అడిగి తెలుసుకున్నారు. గోడౌన్ లలో మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ సారి ధాన్యం ఉత్పత్తి ఎక్కువ అయ్యిందని, గత రెండు పంటలకు సంబంధించి సి ఎం ఆర్ రైస్ కేంద్ర ప్రభుత్వం సేకరించలేదని , ఆ ధాన్యం మిల్లులో నిల్వ ఉంచటం తో ప్రస్తుత పంట ను నిల్వ చేయలేని పరిస్థితి నెలకొందని అన్నారు. ధాన్యం కొనుగోలు నెమ్మదించింది అంటే రైస్ మిల్లుల్లో స్థలం లేదని, తక్షణమే సి ఎం ఆర్ రైస్ ను తక్షణమే కొనుగోలు చెయ్యాలని కేంద్రాన్ని కుంభం అనిల్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. పూసల గోడౌన్ లో మూడు కంపార్ట్మెంట్ ఖాళీ గా ఉన్నాయని, యాజమాన్యం తో మాట్లాడి ధాన్యం ను ఈ గౌడౌన్లలో నిల్వ చేయటానికి నిర్ణయించామని అన్నారు. ఇక్కడ సుమారు లక్షన్నర ధాన్యం బస్తాలు నిల్వ చేయవచ్చని అన్నారు. తిరుమల గిరి లో మరో గోడౌన్ లో ఆరు లక్షల ధాన్యం నిల్వ చేయనున్నట్లు తెలిపారు. కోదాడ లో కొత్త గోడౌన్ లో 3 లక్షల ధాన్యం బస్తాలు నిల్వ చేయనున్నట్లు తెలిపారు. మొత్తంగా ఆరు నుంచి ఏడు లక్షల ధాన్యం బస్తాలను మిల్లులో నుంచి సి ఎం ఆర్ ధాన్యం ను నిలువ చేయనున్నట్లు ప్రస్తుత పంటను కొనుగోలు చేసి మిల్లులో నిల్వ చేసే లా ప్రణాళికలు రూపొందిస్తు న్నట్లు ఎమ్మెల్యే వివరించారు.

# ఉద్యమకారుల గుర్తింపునకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి టీజేఏసీ, అమరవీరుల స్థూప నిర్మాణ కమిటీ నేతల విజ్ఞప్తి



**భువనగిరి, జూన్ 2 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అసలైన ఉద్యమకారులను గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాల ఫలాలు వారికి అందేలా చర్యలు చేపట్టాలని టీజేఏసీ కన్వీనర్ మెరుగు మధు, అమరవీరుల స్థూప నిర్మాణ కమిటీ చైర్మన్ మాటూరి అశోక్ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కోరారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం భువనగిరిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డిని టీజేఏసీ నాయకులు, ఉద్యమకారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాటూరి అశోక్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరుల కుటుంబాలతో పాటు ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడిని గుర్తించేలా కేశవరావు కమిటీ పనిచేయాలని కోరారు. జిల్లాస్థాయిలో ఉద్యమకారుల వివరాలను సేకరించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో వారికి ప్రాధాన్యం కల్పించేలా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి వారికి న్యాయం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. అర్హులైన ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థూప నిర్మాణ కమిటీ వైస్ చైర్మన్ కొత్త బాలరాజు, కో-కన్వీనర్ బానోతు బాలన్, ప్రైవేటు ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాయగిరి శంకర్, మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, కుక్కదూగు సోమయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోద్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాబురావు, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, పిట్టల బాలరాజు, ఎలిమినేటి కృష్ణారెడ్డి, వలిగొండ మాజీ ఎంపీపీ నూతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తుర్కపల్లి, జూన్ 2 (జనంసాక్షి)** తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సోమల్ల వెంకటేశం, పిఎసిఎస్ కార్యాలయం లో చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మండల పశు వైద్యశాలలో డాక్టర్ రామచంద్రారెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రుచిరా రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు అరుణ, వెలుగు కార్యాలయంలో ఏపీఎం రమణ, రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారిని శ్రీ ఉమా, విద్యుత్ సబ్ స్టేషన్లో లో ఏ ఈ బిక్షపతి, పోలీస్ స్టేషన్లో ఎస్సై తకియోద్దీన్, కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, బిజెపి మండల పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, టిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం వద్ద గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని సత్తయ్య, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, అన్ని గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామ సర్పంచులు, జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, సూపరిండెంట్ శ్రవణ్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ కల్పన, కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు తుమ్మల మమతా తిరుపతిరెడ్డి, నాయకులు దేవరుప్పల ఐలయ్య, ధనావత్ రమేష్ నాయక్ పని గట్ల సుదర్శన్ గౌడ్ ,రామగొని వెంకటేష్ గౌడ్, వల్లపు రమేష్ ,బాలు యాదవ్ ,పట్టు నాయక్, పాముల రాజు గౌడ్, అరిగే మైపాల్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అమరుల ఆశయాలే తెలంగాణ భవిష్యత్తుకు దిక్సూచి

## ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వ హామీలు అమలు చేయాలి: పూస శ్రీనివాస్, మెరుగు మధు



**భువనగిరి, జూన్ 2 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల ఆశయాలను సాకారం చేయడం ప్రతి తెలంగాణ పౌరుడి బాధ్యత అని తెలంగాణ ఉద్యమ కారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూస శ్రీనివాస్, టీజేఏసీ కన్వీనర్ మెరుగు మధు పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించు కుని భువనగిరిలోని అమరవీరుల స్థూపం వద్ద అమరవీరుల స్థూప నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వ హించిన సభలో వారు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో త్యాగాలు చేసిన అమరులను, ఉద్యమకారులను ప్రభుత్వం అధికారికంగా గుర్తించి, ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భువనగిరి కేంద్రం గా సాగిన తెలంగాణ ఉద్యమంలో విశిష్ట పాత్ర పోషించిన అమరులు శ్రీకాంతాచారి, అముద చిత్తరంజన్, జిట్టా బాలకృష్ణారెడ్డి, ఆకుల జయమ్మ, వేణుకొండలు, ప్రజా కళాకారుడు జహంగీర్‌ల పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. వారి త్యాగాలు తెలంగాణ సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొంటూ ఘనంగా నివాళులర్పించారు. అమరవీరుల త్యాగాలను తరతరాలకు చాటి చెప్పాల్సిన బాధ్యత సమాజంపై ఉందని, తెలంగాణ సాధన వెనుక ఉన్న ఉద్యమ చరిత్రను యువతకు చేరవేయాల్సిన అవసరం ఉందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అమరవీరుల స్థూప నిర్మాణ కమిటీ చైర్మన్ మాటూరి అశోక్, వైస్ చైర్మన్ కొత్త బాలరాజు, ఉద్యోగ సంఘాల కో-కన్వీనర్, ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు జయపాల్ రెడ్డి, నల్ల కృష్ణ, జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు పోతంశెట్టి కరుణాకర్, టీఎల్ఎఫ్ నాయకులు కొడిమాల కృష్ణ, కొలుపుల రమేష్, బండారు రవివర్ధన్, శ్రీనివాస్, రాయగిరి శంకర్, ఆటో జాక్ లక్ష్మణ్, సహదేవ్, వినోద్, పోకల ఎట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



పి.ఏ.పల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ జయశ్రీ జాతీయ జెండాను ఎగురవేశారు.

# బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి

## బాసర లోని ఐఐఐటీ లో సీటు సంపాదించిన విద్యార్థిని



**తుర్కపల్లి ,జూన్ 2 (జనంసాక్షి)** తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని తాటికొండ వైష్ణవి 2025 - 2026 విద్యా సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో మండల టాపర్గా నిలిచి బాసరలోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ ఐఐఐటి లో సీటు సాధించింది. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా పాలనాధికారిచే అందించబడిన శాలువాతో ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్, సర్పంచ్ సోమల వెంకటేశం, ఉపసర్పంచ్ పల్లె నరేష్ గౌడ్ జ్ఞాపికతో పాటు ప్రశంసా పత్రంతో సన్మానించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థి బాసరలో సీటు సంపాదించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేస శ్రీనివాసాచారి, పెద్ది బిక్షమయ్య, పలుగుల సతీశ్ కుమార్, దూదిపాల జ్యోతి, ముసుకుల సుజాత, చింతలపూడి విశ్వేశ్వర రావు, శ్రీ రాంభట్ల మాధురి, బీరవెల్లి హరిత, బండి మధుకర్, రాజమైన అంబాజీ, అదరాసుపల్లి వెంకటలక్ష్మి, మల్లం చంద్రమౌళి, భూక్య గోవింద్, నారి అనూష, పెద్దాకుల బాస్కర్ పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పి.ఏ.పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు స్థానిక సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు సొసైటీ వైస్ చైర్మన్ సీతారాం నాయక్ జాతీయ జెండాను ఎగురవేశారు.



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా పి.ఏ.పల్లి మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిడిఓ చంద్రమౌళి జాతీయ జెండాను ఎగురవేశారు.

## సబ్సిడీపై జీలు గు, జనుము విత్తనాల పంపిణీ

**కనగల్లు, జూన్ 2 (జనంసాక్షి)**

మండలంలో 150 క్వింటాల జీలు గు, రెండు క్వింటాల జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏవో బి అమరేందర్ గౌడ్ తెలిపారు. కావలసిన రైతులు తమ ఆధార్ కార్డు భూమి పాసుబుక్ జిరాక్స్లను తీసుకొని మండల కేంద్రంలోని పిఏసిఎస్ కనగల్లు, మరియు రైతు సేవ కేంద్రాన్ని సంప్రదించి జీలుగు 30 కేజీల బస్తాకు 2452 రూపాయలు చెల్లించాలని, అలాగే జనుము 40 కేజీల బస్తాకు 3110 చెల్లించి కొనుగోలు చేసుకోవాలని రైతులకు సూచించారు.

## బాధ్యతల స్వీకరణ



**నూతనకల్ జూన్ 2 (జనంసాక్షి)**

మండల పరిషత్ కార్యాలయం లో నలుగురు అధికారులు బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మదన్ మోహన్ రెడ్డి సూపర్డెంట్ గా, రాధా కుమారి సీనియర్ అసిస్టెంట్, బాబురావు జూనియర్ అసిస్టెంట్, మహేష్ టైపిస్టు, ఎర్రపహాడ్ పంచాయతీ కార్యదర్శి గా గడ్డమీది శ్రీనాథ్, టీక్యా తండా పంచాయతీ కార్యదర్శి గా మహేష్, రాములు సబర్డినేటు గా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు వారిని ఎంపీడీవో సునీత మరియు ఇతర అధికారులు వారిని స్వాగతంతో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

## సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ

**చింతలపాలెం(జనంసాక్షి)**

తెలంగాణ ప్రభుత్వం వానాకాలం 2026 లో రైతులు పచ్చి రొట్టె ఎరువు లు సాగు చేయు నిమిత్తమై,పచ్చి రొట్టె ఎరువులైన జీలుగ విత్తనాలు 50 శాతం సబ్సిడీపై ఇవ్వటం జరుగుతుంది.చింత లపాలెం మండలంలో 30 క్వింటాళ్ల (100 సంచులు)జీలుగ విత్తనాలు పంపిణీ కి సిద్ధంగా ఉన్నాయి.30 కిలోల జీలుగ విత్తనాల ఒక బ్యాగ్ ధర రైతు వాటాగా 2452 రూపాయలుగా,ఒక 30 కిలోల బ్యాగ్ సుమారు 2 నుండి 2.5 ఎకరాల విస్తీర్ణానికి సరిపోతుంది.పచ్చి రొట్టె ఎరువుగా జీలుగ సాగు చేయడం వల్ల నేలలో సేంద్రియ పదార్థం పెరుగు తుంది రసాయన ఎరువుల వాడకం తగ్గి ఖర్చు తగ్గుతుంది,పంట దిగుబడి పెరుగుతుం ది,మట్టిలో సూక్ష్మ జీవాల సంఖ్య పెరిగి నేల ఆరోగ్యం మెరుగు అవుతుంది,భూ మి గట్టిదనం తగ్గి మెత్త పడుతుంది,నేల లో నైట్రోజన్ స్థాయి పెరగటం మొదలగు చాల ప్రయోజనా లు ఉంటాయి.జీలుగ బస్తాలు కావాల్సి న రైతులు 03-06-20 26 నుండి పట్టా పాస్ బుక్ మరియు ఆధార్ కార్డు జిరా క్స్ తీసుకొని రైతువేదిక చింతలపాలెం నందు సంప్రదించగలరని మండల వ్యవసాయ అధికారి శశాంక్ ప్రకటనలో తెలిపారు.



## తుంగతుర్తి లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తుంగతుర్తి జూన్ 2 (జనం సాక్షి)

తుంగతుర్తి మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ మేరకు పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మందుల సామేలు, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఇంచార్జి జడ్జి మంచాల మమత, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ దయానంద్, ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జ్ ఎంపీడీవో సందీప్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో రమేష్ బాబు, పోలీస్ స్టేషన్లో ఎస్సై క్రాంతికుమార్, ఏరియా హాస్పిటల్ లో సూపర్డెంట్ నిర్మల్ కుమార్, జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు.

## తండ్రికి గుడి కట్టించిన కూతుళ్ళు



**నూతనకల్,జూన్ 2 (జనంసాక్షి)**

మండల పరిధి లోని టీక్యతండా గ్రామానికి చెందిన లావుడ్య చంద్రు నాయక్-రుక్కమ్మ దంపతులకు ముగ్గురు కూతుళ్లు,తల్లిదండ్రులు కష్టపడి కూలి పని చేసి కూతుళ్లను చదివించి తీర్చిదిద్దారు కూతుళ్లు అల్లుళ్లు బుజ్జి అంగన్వాడి టీచర్- హేమ హెల్త్ డిపార్ట్మెంట్,సుజాత స్కూల్ అసిస్టెంట్ టీచర్-హుస్సేన్ సూర్యాపేట జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు వారిని కనిపెంచి ఓ స్థాయికి తీసుకొచ్చిన తండ్రిని దేవుడిగా చూసుకున్నారు వారు భౌతికంగా తమ మధ్య లేకపోయినా గుడి కట్టి ఆరాధిస్తున్నారు గ్రామ శివారులోని తమకున్న వ్యవసాయ పొలంలో ప్రత్యేకంగా గుడి నిర్మించి విగ్రహాన్ని ప్రతిష్టించారు తండ్రిపై వారికున్న ప్రేమను గ్రామస్తులు కొనియాడుతున్నారు.

# అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం

## వారి ఆశయాల సాధనకు బీజేపీ కట్టుబడి ఉంది:బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్

**భువనగిరి, జూన్ 2 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, వారి ఆశయాల సాధనకు భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊటుకూరి అశోక్ గౌడ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం భువనగిరిలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో అమరవీరులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులర్పించారు.రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు, అమరవీరుల సేవలను తరతరాలకు గుర్తుండేలా చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం బీజేపీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్, తుమ్మల మురళీధర్ రెడ్డి, మాయ దశరథ, మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు జాయినపల్లి శ్యామసుందర్ రెడ్డి, పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, గూడూరు నరోత్తం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొప్పుల యాదిరెడ్డి, చందా మహేందర్, కాదూరి అచ్చయ్య, జిల్లా కార్యదర్శు లు తడిసిన మల్లారెడ్డి, వైజయంతి, మీడియా కన్వీనర్ ఆకుతోట రామకృష్ణ, కార్యాలయ కార్యదర్శి మంగు నరసింహారావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రచ్చ శ్రీనివాస్, రాష్ట్ర మైనారిటీ మోర్చా కార్యవర్గ సభ్యుడు చాంద్ పాషా, సీనియర్ నాయకులు పోతంశెట్టి రవీందర్, చందుపట్ల వెంకటేశ్వరరావు, నర్ల నర్సింగ్ రావు, విజయ్ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు వంగేటి సుచరిత, బండారి స్వర్ణలత, లక్ష్మీనారాయణ గౌడ్, కస్తూరి మాధురి, పట్నం కపిల్తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రెపరెపలాడిన రాష్ట్ర అవతరణ జెండా

**కనగల్ జూన్ 2 (జనంసాక్షి)**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ లలో, పార్టీ కార్యాలయాలలో రాష్ట్ర అవతరణ మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో పద్మ, పోలీస్ స్టేషన్లో సీఐ రాము, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోఏ వేద రక్షిత, ఏవో కార్యాలయంలో ఏవో బి అమరేందర్ గౌడ్, విద్యుత్ కార్యాలయంలో ఏఈ ఆర్ జె ఎన్ కుమార్, వెటర్నరీ ఆసుపత్రి ముందు డాక్టర్ బాబు, ప్రాథమిక వైద్య ఆసుపత్రిలో డాక్టర్ గాదరి రామకృష్ణ, ఎమ్మార్సీలో ఎంఈఓ పద్మ, మహిళా సమైక్యలు ఏపీఎం మైసశ్వరరావు, కనగల్ జి ఎడవెల్లి పిఏసిఎస్ కార్యాలయాల ముందు చైర్మన్లు సహదేవరెడ్డి డి శ్రీనివాస్, గ్రామ పంచాయతీలలో సర్పంచులు, అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడి కార్యకర్తలు, కనగల్ 132/11 కె.వి విద్యుత్ సబ్స్టేషన్లో సిబ్బంది, పార్టీ కార్యాలయం ముందు ఆ పార్టీలకు చెందిన అధ్యక్షులు తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జెండా ఎగరవేసి జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం రాష్ట్రీయ గీతాలాపన ముక్తకంఠంతో ఆలపించారు.



రైతులు ప్రభుత్వం ఇచ్చేటటువంటి జనుము, జీలుగు సబ్సిడీ పచ్చి రొట్టె విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డిలు అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలోని రైతు సేవ సహకార సంఘం నందు ప్రభుత్వం నుంచి వచ్చినటువంటి పచ్చి రొట్టె విత్తనాలను రైతులకు పంపిణీ చేసి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సాగుకు రైతులు పచ్చి రొట్టె విత్తనాలను పొలాలలో చల్లుకొని ఏపుగా పెరిగిన తర్వాత దుక్కిలో వాటిని కలియ దున్నడం వలన భూసారం పెరిగి పంట దిగుబడి బాగా వస్తుందని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశ పెడుతుందని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వారివెంట మాజీ పిఏసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, వైస్ చైర్మన్ విష్ణు మూర్తి, సీఈవో పల్లా తిరుపతి రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు, ఎన్. శంకర్ నాయక్, గ్యార శ్రీను, ఎం. అశోక్ రెడ్డి, ఎన్. ప్రభాకర్ రెడ్డి, కోట్ల జగదీష్ పటేల్, శ్రీను, యాదగిరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి.**

## కోమటిరెడ్డి దంపతుల స్ఫూర్తితో నిరుపేదలకు సేవ డాక్టర్ కోడి శ్రీనివాసులు

### ఘనంగా 30వ నెల నిత్యావసర సరుకుల పంపిణీ..

### గాంధీజీ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**చండూరు, జూన్ 2 (జనంసాక్షి)**

ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో చండూరు మున్సిపాలిటీ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు 2024 జనవరి ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం సోమవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి జన్మ దినమును పురస్కరించుకొని 30 వ నెల పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా చండూరు మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, చండూరు మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, కలిమికొండ జనార్ధన్, డిసిఇబి మాజీ డైరెక్టర్ కోడి సుష్మ వెంకన్న హాజరై మాట్లాడుతూ.. సమాజంలో పేదలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఎవరికి సహాయం చేయాలని ఒక స్పష్టతతో 30 మంది సరియైన పేదలను ఎంపిక చేసుకొని వారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమని తెలిపారు. సమాజంలో చాలామందికి డబ్బులు ఉంటాయని, దానం చేసే గుణం చాలా తక్కువ మందికి ఉంటుందని, ఏదో ఒక నెల కాకుండా 30 నెలల నుండి ప్రతి నెల ఒకటవ తేదీన 30 మందికి నిత్యవసర సరుకులు పంచడం అభినందనీయమని అన్నారు. పనిచేయడానికి శక్తి లేకుండా కుమారులు, కూతుళ్లు లేని ఒంటరి మహిళలే ఎక్కువగా ఉన్నారని, వృద్ధ తల్లిదండ్రుల ఆలనా పాలన చూడడం బిడ్డల బాధ్యత అని గుర్తు చేశారు. చిన్నతనంలో తల్లిదండ్రులు మనల్ని ఏ విధంగా చూశారో, అదే విధంగా మన తల్లిదండ్రులు వృద్ధులు అయ్యాక మనం చూడాలని తెలిపారు. గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మా ఫౌండేషన్ 30 నెలలుగా 12 లక్షల రూపాయల నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో పాటు, ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను, చనిపోయిన పేద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని చేస్తూ వస్తుందని తెలిపారు. వేసవికాలంలో చండూరు మున్సిపాలిటీ వాటర్ ట్యాంక్ సెంటర్లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, లక్ష్మీలను ఆదర్శంగా తీసుకొని ఈ కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బుషిపాక వాసు,జెల్ల ధనమ్మ శ్రీనివాసులు, కటకం రమేష్, కో ఆప్షన్ సభ్యులు కలెట్ల చంద్రకళ మారయ్య, ఖలీల్ , మొగుదాల వెంకన్న, షరీఫ్ , భీమనపల్లి శేఖర్, పన్నాల లింగయ్య, పున్న ధర్మేందర్, గజ్జల కృష్ణారెడ్డి, పందుల సత్యనారాయణ, జూలూరు వెంకటేశం,మాస కృష్ణ, ఈదులకంటి లింగస్వామి, మొగుదాల శేఖర్, కిరణ్, దశరథ,నల్ల సత్యనారాయణ, ఆంజనేయులు, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, బోడ సాయి, గోపి తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

హాలియా జనం సాక్షి జూన్ 2

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని అరుణ మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కూరాకు ల వెంకటేశ్వర్లు పార్టీ జెండాను ఆవిష్కరించారు అనంతరం అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డినర్సిరెడ్డి చిట్టిపోలు శ్రీనివాసులు. బి ఆర్ ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**హాలియా జనం సాక్షి జూన్ 2**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని అరుణ మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కూరాకు ల వెంకటేశ్వర్లు పార్టీ జెండాను ఆవిష్కరించారు అనంతరం అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డినర్సిరెడ్డి చిట్టిపోలు శ్రీనివాసులు. బి ఆర్ ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆలేరు జూన్ 2 జనంసాక్షి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆలేరు పట్టణంలో స్థానిక బస్టాండ్ వద్ద జాతీయ పతాకం మరియు పార్టీ జెండా కార్యక్రమాన్ని నిర్వహించి. తన ప్రాణాన్ని పణంగా పెట్టి తెలంగాణ సాధించిన తెలంగాణ జాతిపిత కెసిఆర్ ని తరతరాలు వారికి రుణపడి ఉంటామని తెలియజేస్తూ తెలంగాణ సాధనలో అమరులైన తెలంగాణ వీరులకు జోహార్లు అర్పిస్తూ. అనంతరం తెలంగాణ ఉద్యమకారులను సన్మానించడం జరిగింది .ఇట్టి కార్యక్రమం బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించినారూ. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్ గౌడ్ , కౌన్సిలర్లు పాకాల మౌనిక హరిష్. యాట శివ. బీజని కళ్యాణి మధు. ఆడపు బాలస్వామి భేతి రాములు జూకంటి శ్రీకాంత్ కందుల శ్రీకాంత్ సీస మహేశ్వరి మందుల విజయ ఎండి రియాజ్ సీస ప్రవీణ్ సీస రాజేష్ పాషికంటి శ్రీనివాస్. బింగి రవి కొలుపుల హరినాథ్ సీస సత్తయ్య చిట్టిమిల్ల వెంకటేష్ గట్టు శ్రీను అరిగ చంద్రశేఖర్ టింకు మోతే వెంకటేష్ ఎండి ఫయాజ్ కాసుల బాధ శశి ప్రీతం బి ఆర్ ఎస్ పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## చామలేడు గ్రామంలో మువ్వన్నెల పండుగ

**గుర్రంపోడు, జూన్ 02 జనంసాక్షి :**

నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం చామలేడు గ్రామపంచాయతీ కార్యాలయం,స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి, తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ఘనంగా నివాళులర్పించారు.ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ శారదా కిరణ్, ఉప సర్పంచ్ గుండెబోయిన చిన్న పెద్దులు, గ్రామ కార్యదర్శి భాగ్య, ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎందరో అమరవీరుల త్యాగాల ఫలంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధిలో మరియు విద్యా రంగంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, గ్రామ ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, గ్రామ యువకులు మరియు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మైత్రి కుటీర్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

### జెండా ఆవిష్కరణ చేసిన కాలనీ అధ్యక్షులు ఎడ్ల నరేందర్ రెడ్డి

**రామన్నపేట, జూన్ 2 (జనంసాక్షి):**

హయత్ నగర్ మండలం లక్ష్మారెడ్డి పాలెం మైత్రి కుటీర్ గేటెడ్ కమ్యూనిటీ కాలనీ లో ప్రెసిడెంట్ ఎడ్ల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సెక్రటరీ ఎల్లయ్య, కోశాధికారి విన్నకోట రామ్మోహన్ రావు, ఉపాధ్యక్షులు వీరెల్లి వీరప్రసాద్, మరియు కమిటీ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.



## మోటకొండూరు పోలీస్ స్టేషన్‌లో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం

### జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్సై అశోక్!

**మోటకొండూరు, జూన్ 02 (జనంసాక్షి):-**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మోటకొండూరు మండల కేంద్రంలో మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో మోటకొండూరు సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొని మువ్వెన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ సిబ్బంది గౌరవ వందనం (సెల్యూట్) సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ మాట్లాడుతూ.. అమరవీరుల త్యాగాల ఫలమే నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమన్నారు. ఎందరో ఉద్యమకారుల బలిదానాలను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రగతిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మండల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే సామాన్య ప్రజలకు తక్షణ న్యాయం జరిగేలా సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి, మండల ప్రజలకు ఆయన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర అవతరణ లక్ష్యాల సాధనకు అందరూ కృషి చేయాలి: కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్లగొండ ప్రతినిధి,జూన్ 02,(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రం ప్రజల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా ఏర్పడిందని, రాష్ట్ర అవతరణ ఉద్దేశాల సాధన కోసం ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయం, కలెక్టరేట్, జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు.రాష్ట్ర ఏర్పాటు లక్ష్యం అన్ని రంగాల్లో అభివృద్ధి, సంక్షేమాన్ని సాధించి ప్రజలను సుభిక్షంగా ఉంచడమేనని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు గ్రామస్థాయికి చేరేలా ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి అర్హుడికి అందినప్పుడే రాష్ట్ర అవతరణ లక్ష్యం సార్థకమవుతుందని తెలిపారు.జిల్లా అభివృద్ధికి అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. దశరథ నాయక్, ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ మోతిలాల్‌తో పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు. అదే విధంగా నల్గొండ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో వై. అశోక్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**నూతనకల్ జూన్ 2 (జనంసాక్షి)**

మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు మంగళవారం తహసిల్దార్,ఎంపీడీవో కార్యాలయాలలో తహసిల్దార్ పి శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ గేయాన్ని జాతీయ గీతాన్ని ఆలపించారు ఎన్నో ఏండ్ల కల సహకారమైన వేళ 2014 జూన్ 2న భారతదేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని అధికారికంగా గెజిట్ ద్వారా నాటి కేంద్ర ప్రభుత్వం పేర్కొనడం జరిగింది సకల జనులు కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలని వారు పేర్కొన్నారు వివిధ గ్రామపంచాయతీలలో సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ గేయాన్ని జాతీయ గేయాన్ని ఆలపించారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, జిపిఓ లు, ఇతర అధికారులు వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**వలిగొండ, జూన్ 2 (జనంసాక్షి)**

మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా భారతీయ రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను, పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను పణంగా పెట్టి సాధించిన మహానుభావుడు తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాజ వర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ ,మత్స్యగిరి లక్ష్మీ గుట్ట మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీరాముల నాగరాజు ,వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు ,జిల్లా నాయకులు మండల నాయకులు, బిఆర్ఎస్ అభిమానులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ సాధనకు తొలి దశ ఉద్యమకారులే బలమైన పునాది

### 1969 ఉద్యమ వీరులకు బార్ అసోసియేషన్ ఘన సన్మానం

**భువనగిరి, జూన్ 2 (జనంసాక్షి)**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన వెనుక తొలి దశ ఉద్యమకారుల త్యాగాలు, పోరాటాలే ప్రధాన కారణమని యాదాద్రి భువనగిరి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నిసంగి విద్యాసాగర్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 1969 తెలంగాణ తొలి దశ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ ఊట్కూరి దామోదర్ గౌడ్, ఉద్యమ నాయకుడు పులిమామిడి బాలకృష్ణారెడ్డిలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నిసంగి విద్యాసాగర్ మాట్లాడుతూ, 1969 తెలంగాణ ఉద్యమం రాష్ట్ర సాధనకు బలమైన పునాదిని వేసిందన్నారు. ఆ ఉద్యమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ఎదుర్కొన్న కష్టాలు, త్యాగాలు




తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతాయని పేర్కొన్నారు. పీడీ యాక్ట్ కింద జైలు శిక్షలు అనుభవిస్తూ ఉద్యమాన్ని ముందుకు నడిపిన వారి పోరాట స్ఫూర్తి తరువాతి తరాలకు మార్గదర్శకంగా నిలిచిందన్నారు. తెలంగాణ కోసం తొలి దశలోనే ఉద్యమ జ్యోతిని వెలిగించిన నాయకులను సన్మానించడం గర్వకారణమని, వారి సేవలను గుర్తించడం సమాజ బాధ్యత అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మేడబోయిన యాదగిరి, సుదగాని శంకర్ గౌడ్, పడాల శ్రీనివాస్ పటేల్, గోదా వెంకటేశ్వర్లు, బబ్బూరి హరినాథ్ గౌడ్, బొమ్మ వెంకటేష్ ప్రసాద్‌తో పాటు పలువురు న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

## శ్రీ మేధా స్కాలర్షిప్ కి ఎంపిక

**నూతనకల్ జూన్ 2 (జనంసాక్షి)**

పీఎం శ్రీ ఉన్నత పాఠశాల నూతనకల్ విద్యార్థిని బి సౌమ్య,యు వర్షిత లు శ్రీ మేధా ట్రస్ట్ స్కాలర్షిప్ కు ఎంపిక కావడంతో మండల విద్యాధికారి బి రాములు నాయక్ అట్టి విద్యార్థులను శాలువాతో సత్కరించి అభినందించారు ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్మన్ జుబేదా బేగం,ఉపాధ్యాయులు, సిఆర్పిలు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



### తెలంగాణ కోసం పదవిని త్యాగం చేసిన

# డి.ఎస్.పి నళినికి ఘన సన్మానం

### రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఉద్యమ స్ఫూర్తికి గౌరవ వందనం

**భువనగిరి, జూన్ 2 (జనంసాక్షి)**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమ పోరాటంలో తన డీఎస్పీ పదవిని సైతం తృణప్రాయంగా భావించి త్యాగం చేసిన ఉద్యమ యోధురాలు దోమకొండ నళిని కి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఘన సన్మానం నిర్వహించారు.భారత రాష్ట్ర సమితి యువజన విభాగం ఉపాధ్యక్షులు మిర్యాల శ్రీనివాస్ నేత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నళిని కి తెలంగాణ ఉద్యమానికి అందించిన సేవలను నాయకులు కొనియాడారు. రాష్ట్ర సాధన కోసం వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనబెట్టి ఉద్యమ బాటలో నడిచిన ఆమె త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమంలో వివిధ వర్గాల ప్రజలతో పాటు ప్రభుత్వ ఉన్నత పదవుల్లో ఉన్నవారు కూడా భాగస్వాములై ఉద్యమాన్ని విజయతీరాలకు చేర్చారని, అందులో దోమకొండ నళిని పాత్ర విశేషమని వారు అన్నారు. ఆమె వంటి త్యాగశీలుల సేవలు యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.నళిని కి రావాల్సిన ఉద్యోగ బెనిఫిట్స్ ని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి వెంటనే విడుదల చేయాలనీ ఈసందర్భంగా మిర్యాల శ్రీనివాస్ నేత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గుజ్జ పవన్, వనజ వెంకటాచారి, మార్గం సుదర్శన్‌తో పాటు పలువురు ఉద్యమకారులు, నాయకులు పాల్గొని నళిని మేడంకు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**హాలియా జూన్ 2 జనంసాక్షి**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగళవారం హాలియాలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ చింతల చంద్రారెడ్డి తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రామచందర్ రావు ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీడీవో సుజాత మార్కెట్ కార్యాలయంలో సెక్రెటరీ వెంకటరెడ్డి హాలియా పోలీస్ స్టేషన్లో ఎస్సై బండి సాయి ప్రశాంత్ లతోపాటు పలు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం. హ లియా బస్టాండ్ దగ్గర అమరవీరు ల స్థూపం వద్ద నివాళులర్పించారు

